Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 256 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 24 - 5 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# ఇల్ నెస్ నుంచి వెల్ నెస్ దిశగా ఏపీ

**- ఆగస్టు 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సంజీవని కార్యక్రమం - ప్రజారోగ్యానికి సంజీవని ప్రాజెక్టు - ఆరోగ్యంగా ఉన్న ప్రజలే సమాజానికి నిజమైన సంపద - గొడ్డలి పార్టీ సమాజానికి హానికరం- నెవర్ అగైన్ - నోరు తెరిస్తే అబద్ధం-మీడియా ముందు మంచోడిగా డ్రామాలు - పూతలపట్టులో సంజీవని కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**









**పూతలపట్టు/చిత్తూరు జిల్లా, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దీనికోసం రాష్ట్రంలో ప్రజారోగ్యాన్ని సంరక్షించేలా సంజీవని కార్యక్రమం అమలు చేయనున్నట్టు వెల్లడించారు. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి సంజీవని ప్రాజెక్టు ఏపీ వ్యాప్తంగా అమలు అవుతుందని ప్రకటించారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం యాదమరిలో నిర్వహించిన సంజీవని కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. సంజీవని కేవలం ఒక సాఫ్ట్‌వేర్ మాత్రమే కాదని, ఇది ఓ సమగ్ర డిజిటల్ పబ్లిక్ హెల్త్ ఆపరేటివ్ సిస్టమ్ అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఇల్ నెస్ నుంచి వెల్ నెస్ దిశగా ఏపీ అడుగులు వేస్తోందని సీఎం స్పష్టం చేశారు. సంజీవని ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన సిటిజెన్ వెల్ నెస్ మిషన్ అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరెటివ్ అనే మూడు సూత్రాల ఆధారంగా ఈ వ్యవస్థ పని చేస్తుందని సీఎం అన్నారు. ముందస్తుగా గుర్తించటం, వ్యాధి రాకముందే నివారణ, చికిత్సల ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడతామని స్పష్టం చేశారు. వ్యక్తిగత డిజిటల్ హెల్త్ రికార్డులను వైద్యులు నిరంతరం పర్యవేక్షించేలా ఈ వ్యవస్థ సేవలందిస్తుందని వెల్లడించారు. కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన సంజీవని కార్యక్రమం... ఈ ఏడాది మార్చి నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమల్లో ఉందని.... ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి ప్రకటించారు. 42 వైద్య పరీక్షలను ఇంటి వద్దే నిర్వహించి రిపోర్టులు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రజారోగ్యానికి అవసరమైన ప్రతీ అంశాన్ని సంజీవని ప్రాజెక్టు ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. డాక్టర్ అప్పాయింట్మెంట్, వర్చువల్ కనెక్ట్ ద్వారా వైద్య సలహాలు, సంజీవని కార్డు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డుల పర్యవేక్షిస్తామని వివరించారు. త్వరలోనే ఏఐ డాక్టర్ ద్వారా వైద్య సేవలు పొందేలా చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

**వైద్యరంగానికి ఎక్కువ నిధులు**

వైద్య ఖర్చులు భరించలేక కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయని, ఆ ఇబ్బందులను తప్పించడానికే ప్రజా ప్రభుత్వం సంజీవనిలాంటి వినూత్న ప్రాజెక్టు తీసుకువచ్చిందని అన్నారు. రాష్ట్రంలో విద్య-వైద్య రంగాలకు ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అధిక ప్రాధాన్యత ఇస్తుందని వివరించారు. మెరుగైన ప్రజారోగ్యం కోసం ఉద్యమం చేపట్టామని అన్నారు. ఈసారి బడ్జెట్ లో వైద్యారోగ్య రంగానికి రూ.19,305 కోట్లు కేటాయించినట్టు వివరించారు. 15వ ఆర్థిక సంఘం నుంచి అత్యధికంగా రూ.2,601 కోట్ల ఆరోగ్య గ్రాంట్లు పొందిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ కింద రాష్ట్రంలో పేదా ధనికా తేడా లేకుండా ప్రతీ ఒకొక్కరికి రూ. 2.50 లక్షల విలువైన వైద్య సేవలు అందిస్తామన్నారు. రూ. 25 లక్షల వరకూ ఎన్టీఆర్ వైద్య సేవ, సీఎం రిలీఫ్ ద్వారా వైద్య ఖర్చులు భరించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. పేదలకు సైతం మెరుగైన వైద్యం అందించేందుకు... ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని ఖాళీలు భర్తీ చేస్తున్నామని వివరించారు. మంచి అలవాట్లు, ఆహారం, వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఆహారమే ఔషధం - వంటశాలే ఔషధ శాల అని మరోమారు సీఎం స్పష్టం చేశారు. ప్రజారోగ్యంతో పాటు వారి భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి వివరించారు.

**శ్రీశైలం మల్లన్న నుంచి తిరుపతి వెంకన్న వరకూ కృష్ణా నీరు**

సమాజంలో ప్రతీ ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించటంతో పాటు ప్రతీ నీటి బొట్టునూ సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. రాష్ట్రంలో సమర్ధ నీటి నిర్వహణ ద్వారా జలవనరుల్ని కాపాడుతున్నామని... భూగర్భ జలాలు కూడా పెంచగలిగామని తెలిపారు. సముద్రంలో వృధాగా పోయే జలాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు అన్నింటినీ నింపగలిగామని వివరించారు. హంద్రీ-నీవా కాలువతో రాయలసీమ జిల్లాల్లోని చివరి ప్రాంతాలకు నీరు తీసుకెళ్లామని అన్నారు. అన్నమయ్య జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం తీసుకున్న చర్యలతో భూగర్భ జలాలు పెరిగాయని, ఈ కారణంగానే అక్కడ పచ్చదనం పెరిగి ఉష్ణోగ్రతలు తగ్గినట్టు నివేదికలు చెబుతున్నాయని సీఎం అన్నారు. ఎల్ నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయిలో నమోదు అవుతున్నాయని పిడుగురాళ్లలో 49 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు అయ్యిందని అన్నారు. వర్షపాతం తక్కువ కురుస్తుందన్న అంచనాలు ఉన్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల పూర్తి చేసే సంకల్పంతో ఉన్నామని దీనిపై ఇప్పటికే క్యాలెండర్ విడుదల చేసినట్టు తెలిపారు. నీవా పనులు పూర్తి చేసి పూతలపట్టు మీదుగా చిత్తూరు వరకు కృష్ణా నీటిని తీసుకువస్తామన్నారు. శ్రీశైలం మల్లన్న నుంచి తిరుపతి వెంకన్న వరకూ నీటిని తరలిస్తామని చెప్పారు. గాలేరు-నగరి కోడూరు వరకు, మల్లె మడుగు బాలాజీ రిజర్వాయర్- 2028 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. సోమశిల, స్వర్ణముఖి లింక్ కెనాల్-జూన్ 2028 పూర్తి అవుతుందన్నారు.

**రాయలసీమ ఇక ఫైటర్ జెట్ల తయారీ కేంద్రం**

23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకు వచ్చామని... రాష్ట్రంలోని 23 లక్షల మందికి యువతకు ఉద్యోగాలు వస్తాయని సీఎం స్పష్టం చేశారు. రాయలసీమలోని పుట్టపర్తిలో 5 జనరేషన్ యుద్ధ విమాన తయారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని... యుద్ధాల్లో పాల్గొనే జెట్ ఫైటర్ యుద్ధ విమానాల తయారీ కేంద్రంగా పుట్టపర్తి మారబోతోందని సీఎం అన్నారు. రాయలసీమను డిఫెన్స్ హబ్‌గా చేస్తామన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, కర్నూలులో డ్రోన్, అనంతపురంలో ఏరోస్పేస్, స్పేస్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీలాంటివి ఏర్పాటు కానున్నాయని వివరించారు. తిరుపతిలోనే త్వరలోనే బుల్లెట్ మోటార్ సైకిల్ తయారీ పరిశ్రమ ఏర్పాటు కాబోతోందన్నారు. రాయలసీమలో ఉక్కు పరిశ్రమ, సిమెంట్ ఫ్యాక్టరీలతో పాటు వచ్చే నెల కర్నూల్లో బంగారం ఉత్పత్తి చేసే గనుల్ని కూడా ప్రారంభించబోతున్నట్టు సీఎం తెలిపారు. రూ. 1 లక్ష కోట్లతో రాయలసీమలో ఉద్యాన పంటలను (మిగతా 8వ పేజీలో)

# చోరీలపై ఉక్కుపాదం: 51 కేసులు ఛేదించి, 60 మంది అరెస్ట్!

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నగరంలో చోరీలకు అడ్డుకట్ట వేయడంతో పాటు, బాధితులకు సత్వర న్యాయం చేయడమే లక్ష్యంగా విశాఖ క్రైమ్ విభాగం పోలీసులు శ్రమిస్తున్నారు. ఇందులో భాగంగా విశాఖ పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన ఏప్రిల్ నెల 'రికవరీ మేళా'లో రికార్డు స్థాయిలో రికవరీ చేసిన సొత్తును బాధితు లకు అందజేశారు. ఏప్రిల్ నెలలో కమిషనరేట్



పరిధిలో మొత్తం 68 చోరీ కేసులు నమోదు కాగా, ఛేదించారు. ఈ కేసులతో సంబంధం ఉన్న 60 మంది ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు. ఈ ముద్దాయిల నుంచి రూ. 1.04 కోట్ల విలువైన ప్రాపర్టీని స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 924.14 గ్రాముల బంగారం, 4.5 కేజీల వెండి, రూ. 3.12 లక్షల నగదు ఉన్నాయి. ఈ సొత్తును పోలీస్ కమిషనర్ (సీపీ) శంఖబ్రత బాగ్చి చేతుల మీదుగా శనివారం బాధితులకు సురక్షితంగా అప్పగించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. గడిచిన 22 నెలల్లో విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అద్భుతమైన పనితీరు కనబరిచామని, మొత్తం 9,202 మంది బాధితులకు సుమారు రూ. 22 కోట్ల విలువైన ప్రాపర్టీని రికవరీ చేసి అందజేశామని వెల్లడించారు. ఇటీవల నగరంలో కలకలం రేపిన హనీ ట్రాప్ కేసుపై సీపీ స్పందిస్తూ.. ఈ కేసులో ప్రధాన నిందితుడిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్నామని, దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో లోతుగా విచారణ జరుపుతున్నామని తెలిపారు. అలాగే నగరంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని శంఖబ్రత బాగ్చి పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ లోన్ యాప్‌లు, పార్ట్ టైమ్ జాబ్స్ పేరుతో మోసాలు జరిగినా, లేదా ఎవరైనా ఆన్‌లైన్‌లో అసభ్యకరంగా బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినా ఏమాత్రం భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌ను ఆశ్రయించాలని సీపీ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేశారు.

## 'జన్ జీ' కౌంటర్



ఎవరి మాటలో నమ్మి విసిరెను
నాగ్, కూటమి విచ్చిన్నపు అస్త్రం
అదను చూసి ప్రయోగించెను
రాజ్యం పోలీసు 'కేసు'పతాస్త్రం

కేసులతో తెగ భయపడి
పోతున్నది ఈనాటి జర్నలిజం
ఎందుకు తలవంచాలి
చెప్పినదాంట్లో వుంటే నిజం!

-కలిమిశ్రీ



# ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని రూరల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ప్రతి రోజు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ప్రజలకు ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నాము. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ల ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుకుంటున్నాము.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నిరుద్యోగ యువతపై యువనేత నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ. 23 నెలల కాలంలో 21లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు, 657 కంపెనీలు తీసుకువచ్చి భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మెరుగుపరిచేందుకు నారా లోకేష్ కృషి చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నెల్లూరు మురళి, నెల్లూరు రూరల్ టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు బిల్లుపాటి రవి, ఏఎంసీ డైరెక్టర్ భీమతాటి సుధాకర్, శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం కమిటీ సభ్యుడు సింహాద్రి నాయుడు, టిడిపి నాయకులు ఎంసీ సుబ్రహ్మణ్యం, పట్నం అరుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పరుగులు

## - తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కలివెలపాలెం మరియు పెనుబర్తి గ్రామాలలో 85 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభిం చిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బూడిద విజయ్ కుమార్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్‌ల ఆశీస్సులతో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 650 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నెల్లూరు రూరల్‌లో నిరంతరం అభివృద్ధి అనేది ఒక జాతరలాగ సాగుతుంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుకి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ప్రజలందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. పై కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ వైస్ ఛైర్మన్ పల్లంరెడ్డి రవీంద్ర రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ చెన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టిడిపి నాయకులు వెడిచర్ల వెంకటేశ్వర్లు యాదవ్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఛైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సారంగం గున్నయ్య, కో క్లస్టర్ ఇంచార్జ్ కుంచనపల్లి శివ కుమార్, టిడిపి నాయకులు చెన్నారెడ్డి సురేంద్ర రెడ్డి, పల్లంరెడ్డి భాస్కర్‌రెడ్డి, చిరమన శ్రీనివాసులు రెడ్డి, యదనపర్తి శ్రీనివాసులు రెడ్డి, కాటంరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, చిట్టేటి రవీంద్ర రెడ్డి, వాసిరెడ్డి రవీంద్ర రెడ్డి, పల్లంరెడ్డి జస్వంత్ రెడ్డి, పల్లంరెడ్డి సుమంత్ రెడ్డి, కొల్లు శివప్రసాద్, బెల్లంకొండ కిషోర్, పోతయ్య, వెంకయ్య, భాస్కర్, లేబూరు శంకరయ్య, రావుల మధు, దేగా శీనయ్య, విష్ణు, రాజేష్, రాజశేఖర్, కాలేషా, చాంద్ బాషా, సుక్రుఖాన్, రవి, మనోహర్, పెంచలయ్య, హరిబాబు, పెంచ లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నేత సమీర్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడు : టీడీపీ నేత షేక్ కాలేషా ఘాటు విమర్శ

- సమీర్ ఖాన్.. నీ స్థాయి ఎంత? మంత్రులను విమర్శిస్తే తగిన మూల్యం తప్పదు
- వైసిపి నేతలకు మైండ్ బ్లాక్ అయ్యేలా హెచ్చరించిన టీడీపీ మైనార్టీ సెక్రటరీ కాలేషా
- మైనార్టీల అభివృద్ధికి మంత్రి నారాయణ పెద్దపీట : షేక్ కాలేషా స్పష్టం
- పేదల సంక్షేమమే లక్ష్యం.. అనవసర విమర్శలు చేస్తే ఊరుకోం : టీడీపీ నేత కాలేషా



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అభివృద్ధిని చూసి వైసిపి నాయకులు మాట్లాడాలని, మైనార్టీల సంక్షేమానికి మంత్రి నారాయణ పెద్దపీట వేస్తున్నారని నెల్లూరు టిడిపి పార్లమెంట్ మైనార్టీ సెక్రటరీ షేక్ కాలేషా స్పష్టం చేశారు. శుక్రవారం 42వ డివిజన్ టీడీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసిపి నేత సమీర్ ఖాన్ మతిభ్రమించి ప్రభుత్వంపై, మంత్రి నారాయణ, రూరల్ ఎమ్మెల్యే, వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్‌లపై నిందాపూర్వక విమర్శలు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. మైనార్టీల పిల్లలను ఐఏఎస్, ఐపిఎస్‌లుగా తీర్చిదిద్దాలనే గొప్ప లక్ష్యంతో పరమేశ్వరి నగర్‌లో ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ హై స్కూల్ నిర్మాణం చేపట్టిన ఘనత మంత్రి నారాయణదేనని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేదలు, మహిళల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నాయని, ఇకనైనా వైసిపి నేతలు తమ స్థాయి తెలుసుకొని అనవసర విమర్శలు మానుకోవాలని, లేదంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని షేక్ కాలేషా ఘాటుగా హెచ్చరించారు.

# ప్రజల చెంతకు కార్పొరేటర్.. రాజేంద్రనగర్ మిట్ట ప్రాంతంలో 'పొట్లూరి రామకృష్ణ' ఇంటింటి పర్యటన






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు సిటీ 47వ డివిజన్ పరిధిలోని రాజేంద్రనగర్ మిట్ట ప్రాంతంలో ఈరోజు కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ ఇంటింటి పర్యటన చేపట్టారు. గౌరవనీయులు, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ సహకారంతో...ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు ప్రధానంగా తోపుడుబండ్ల సమస్యలు, పెన్షన్ల మంజూరు, సంతపేట మార్కెట్ షాపుల కేటాయింపులు మరియు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం తదితర అంశాలపై వినతులు అందజేశారు. సమస్యలన్నింటినీ నోట్ చేసుకున్న ఆయన, మంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ మీడియా కోఆర్డినేటర్ గోవిందరాజులు, దండపాని సురేష్, యూనిట్ ఇంచార్జ్ రెహమాన్, సెక్రటరీ చెన్నూరు గిరిధర్, ఐ-టీడీపీ ఆర్గనైజేషన్ సెక్రటరీ మహంకాళి సురేంద్ర, జనరల్ సెక్రెటరీ విజయ్, మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఉమ్మెనహి బేగం, పార్లమెంటరీ అంగన్వాడి ఆర్గనైజింగ్ సెక్రటరీ జాకీర, బీఎల్‌సీ మేడ శీను, జహూర్ అహ్మద్, పిల్లా ప్రసాద్, రామిశెట్టి గిరిబాబు, తాళ్లపాక చంద్ర, మైలాపూర్ పెంచలయ్య, రమేష్, కార్తీక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెటరన్ జర్నలిస్టుల పెన్షన్ మంజూరుకు కృషి చేస్తా

## - తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి, (రాజధాని వార్తలు):** వెటరన్ జర్నలిస్ట్‌లకు పెన్షన్ మంజూరు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సిపార్సు చేస్తామని తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలియజేయారు. శుక్రవారం తిరుపతి కలెక్టర్ చాంబర్‌లో ఉమ్మడి చిత్తూరు జిల్లా వెటరన్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరపు డైరీని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెటరన్ జర్నలిస్ట్‌ల సంక్షేమం కోసం జిల్లా అసోసియేషన్ చేస్తున్న కృషిని కొనియాడారు. దేశవ్యాప్తంగా 19 రాష్ట్రాలలో వెటరన్ జర్నలిస్ట్‌లకు ప్రభుత్వాలు పెన్షన్ అందజేస్తున్నట్లు అసోసియేషన్ నేతలు కలెక్టర్‌కు వివరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలు మాత్రమే దక్షిణ భారత్‌లో ఈ విషయంలో వెనకబడ్డాయని పేర్కొన్నారు. అర్హులైన సీనియర్స్ జర్నలిస్ట్‌లకు పెన్షన్ మంజూరు విషయం ఎంతో సమంజసమని రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు పంపేందుకు కృషి చేస్తానని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ముందుగా సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, జాతీయ ఉపాధ్యక్షులు డా.టి.జనార్దన్, జిల్లా కార్యదర్శి కె.చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి యం.సుబ్రమణ్యంరెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్‌ను దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్‌లు, యాసిన్, జి.సుకుమార్, కృష్ణమూర్తి, ముని కృష్ణయ్య, సుధాకర్ రెడ్డి, రాజగోపాల్, అల్లాభక్ష్, కోటయ్య, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కార్మికులకు మజ్జిగ పంపిణీ



**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్ కరప మండలం నడకుదురులో శుక్రవారం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతల కారణంగా కార్మికులు తీవ్ర అలసట, దాహానికి గురి కాకుండా ఉపశమనం కలిగించేం దుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సింగంపల్లి ఫౌండేషన్ అధ్యక్షుడు సింగంపల్లి వెంకట రామకృష్ణ మాట్లాడు తూ ఉపాధి పనుల్లో మండుటెండల్లో పనిచేస్తున్న కార్మికులకు చల్లని మజ్జిగ అందించడం ద్వారా కొంత ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు గోవిందరావు, సొసైటీ డైరెక్టర్ సింగంపల్లి నాగేశ్వర రావు, శ్రీను, గోవిందు, భాస్కరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొని కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు.

# మినరల్ పేరుతో మోసం..యథేచ్ఛగా తాగునీటి దందా

## - అనుమతి లేకుండా నీటిశుద్ధి, సరఫరా - నాణ్యత, శుభ్రత పట్టించుకోని వ్యాపారులు - ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం - చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** మినరల్ వాటర్ పేరుతో తాగు నీటి విక్రయాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. కొందరు అనుమతులు లేకుండానే 'శుద్ధి' నీటిని విక్రయిస్తున్నారని, ఇంకొందరు నీటి నాణ్యత, శుభ్రతను పట్టించుకోవడం లేదని ఆరోపణలున్నాయి. అధికారులు కూడా ఇలాంటి నీటి శుద్ధి కేంద్రాలను చూసీచూడనట్టు వ్యవహరిస్తుండడంతో నాణ్యతలేని నీరు బబుల్స్ (25 లీటర్ల పారదర్శక క్యాన్)లో చలామణి అవుతోంది. అల్లాపూర్, మోతీనగర్, సఫ్దర్‌నగర్ తదితర ప్రాంతాల్లో మినరల్‌వాటర్ ప్లాంట్లు వెలిశాయి. వాటిల్లో కొన్ని ప్లాంట్లు అనుమతులు తీసుకోకుండా, నాణ్యతాప్రమాణాలు పాటించకుండా గుట్టుచప్పుడు కాకుండా నడిపించేస్తున్నారు. కొన్నైతే నాలాల వెంట వెలిశాయి.

**నాణ్యత ప్రమాణాలు గాలికి..**

అల్లాపూర్, బోరబండ, మాదాపూర్, మోతీనగర్లలో కొన్నేళ్లుగా నీటి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ప్రత్యేకించి అల్లాపూర్ డివిజన్ పరిసరాల్లో సున్నంచెరువు (ప్రస్తుతం ఎండిపోయింది), మైసమ్మచెరువు, కామునిచెరువులు ఉండటం, అందునా సున్నం చెరువు, కామునిచెరువు సమీపంలో బోర్లు వేసుకుని నీటిశుద్ధి కేంద్రాలు వెలిశాయి. ఇక్కడ శుద్ధి చేసిన నీరు సామాన్య ప్రజల ఇళ్లకే కాకుండా హైటెక్ సిటీలోని కంపెనీలకు కూడా సప్లై అవుతుండడం గమనార్హం. ఆటోట్రాలీలు, వ్యాన్ల ద్వారా నిత్యం గృహాలు, వ్యాపార కేంద్రాలు, ప్రభుత్వ-ప్రైవేటు కార్యాలయాలు, కూల్‌డ్రింక్ దుకాణాలకు 20 లీటర్ల బబుల్స్‌ను సరఫరా చేస్తున్నారు. దుకాణాలకైతే 20 లీటర్ల క్యాను రూ.15 నుంచి 20, గృహాలకైతే రూ.20నుంచి రూ.25 దాకా విక్రయిస్తున్నారు. శుద్ధినీటి తయారీదార్ల సంస్థ పేరు, ఐఎస్ఐ గుర్తింపు నెంబరు లాంటివి ముద్రించకుండానే వాటిని సరఫరా చేస్తున్నారు. ప్రతి ప్లాంట్‌లోనే ల్యాబ్‌ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నీటి నమూనాలను పరీక్షించాల్సి ఉంటుంది. ఇవేమీ పట్టించుకోకపోగా కనీసం బబుల్స్‌కు సీళ్లు కూడా సరిగ్గా వేయకుండా వాటిని విక్రయిస్తూ అక్రమ ధనార్జనకు పాల్పడుతున్నారనే విమర్శలున్నాయి.

**క్యాన్లు అపరిశుభ్రం..**

నీటి సరఫరాకు వినియోగించే బబుళ్లను (క్యాన్లను) కడగటం లేదని, కొన్ని సందర్భాల్లో పాచిపట్టి అపరిశుభ్రంగా ఉంటున్నాయని, దీని వల్ల వినియోగదార్లు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు తనిఖీలు చేయకపోవడం వల్లే కొందరు వ్యాపారులు నీటిలో నాణ్యత, శుభ్రత పాటించడం లేదని వారు ఆరోపిస్తున్నారు.

**కామునిచెరువు నీళ్లలో కాలుష్యం స్థాయిలు ప్రమాదకరం**

హైటెక్ సిటీకి సమీపంలో ఉన్న కామునిచెరువు పరిసరాల్లో అక్రమంగా బోర్లువేసి చెరువు నీటిని ఆఫీసులు, విద్యాసంస్థలకు సరఫరా చేస్తుండడం ఇటీవల చర్చనీయాంశమైంది. కాముని చెరువు నీళ్లలో కాలుష్యం స్థాయిలు ప్రమాదకరంగా మారాయి. హైడ్రా సున్నంచెరువు ప్రక్షాళన, సుందరీకరణ పనులు చేపట్టడంతో ఇటీవల చెరువులో నీళ్లు లేకుండాపోయాయి. కాముని చెరువులో గతంలో అక్రమ బోర్లను తొలగించడం పట్ల స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

**కలుషిత నీటి సరఫరా..**

జలమండలి సరఫరా చేస్తున్న నీటిని అధిక శాతం ప్రజలు నేరుగా తాగడం లేదు. ఇందుకు కారణం అడపాదడపా భూగర్భ పైపులైన్ల లీకేజీలు, డ్రైనేజీ నీటితో కలిసి కలుషితమవడం. ఈ విషయమై జలమండలి అధికారులను సంప్రదిస్తే.. ఏదేని సమస్య ఉంటే తమ దృష్టికి తేవాలని.. పరిశీలించి వెంటనే తగుచర్యలు చేపడతామని పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు సైతం అక్రమ వాటర్ ప్లాంట్ల తనిఖీ, నీటి నాణ్యత, ప్రజాఆరోగ్యం అంశాల్లో తమ అజమాయిషీ ఉండాలని, ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకునేవారి భరతం పట్టాలని పలువురు కోరుకుంటున్నారు.

**సున్నంచెరువులో మురుగునీరు కలవకుండా చేయాలి**

రాక్‌గార్డెన్ పార్కులోని బోరు ఎక్కువ లోతు వేయకపోవడంతో అది ఒట్టిపోయి నీళ్లొచ్చేవి కాదు. హైడ్రా గతంలో అక్రమ బోర్లను పెకిలించటం వంటి పరిణామాలతో ఈ పార్కులోని బోరులో నీళ్లు బాగా వచ్చాయి. సున్నంచెరువు ప్రక్షాళన, సుందరీకరణతో పరిస్థితి ఇప్పుడే కొంత మెరుగుపడింది. చెరువులో మురుగు కలవనీయకుండా చేసి, కేవలం వర్షపు నీరుతో అది నిండితే మా పరిసర కాలనీలంతా ట్యాంకర్లమీద ఆధారపడకుండా ఉండొచ్చు.

# సరిహద్దులపై ఏర్పాటు పై పునః సమీక్ష నిర్వహించాలి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మున్సిపాలిటీలో ఉన్న 31 వార్డులను 36 వార్డులుగా విభజించే అంశంపై వార్డు సరిహద్దులను నిర్ణయించేందుకు పునః సమీక్ష కార్యక్రమం నిర్వహించాలని జనసేన పట్టణ నాయకులు మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీవిద్యను కోరారు. శుక్రవారం జనసేన పట్టణ కమిటీ నాయకులు మున్సిపల్ కమిషనర్ను కలిసి దీనిపై వినత పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉన్న 31 వార్డులను 36 వార్డులుగా విభజించే క్రమంలో ఒక్కో వార్డులో ఒక్కో విధంగా సరిహద్దులను ప్రకటించిందన్నారు. వార్డులకు సంబంధం లేని ప్రాంతాలను కలుపుతూ వార్డుల విభజన ముసాయిదా తయారు చేయగా అవి ప్రజ లను అయోమయంలోనికి నెడుతున్నాయన్నారు. దీనిపై మరోసారి పునః సమీక్ష సమావేశాన్ని అధికారులు నిర్వహించి వార్డుల విభజన సరిహద్దులపై ప్రజలకు స్పష్టత కల్పించాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పెంకె వెంకటలక్ష్మి, దొమ్మేటి శ్రీనివాసరావు (సరోజ వాసు), పిట్టా జానకి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిగా వేమిరెడ్డి?



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కేంద్ర మంత్రి వర్గ విస్తరణ త్వరలో జరగ నున్న నేపథ్యంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి చోటు లభించే అవకాశాలు మెండుగా ఉన్నట్లురాజకీయవర్గాలలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ఏపీ రాష్ట్రం నుండి నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేస్తున్న తరణములో ఇక్కడ ఉన్న కూటమి ప్రభుత్వం సర్దుబాట్లు ప్రకారం రెండు టీడీపీకి, ఒకటి జనసేనకు, మరొకటికి బిజెపికి కేటాయించాలని అవగాహన వచ్చినట్లు తెలుస్తుంది. జనసేన నుండి మచిలీపట్నం ఎంపీ బాలసౌరి లేదా ఆ పార్టీకి ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త, లింగమనేని రమేష్‌కు కేటాయించే అవకాశాలు ఉన్నాయని, బిజెపి కోటాలో తమిళ నాడుకు చెందిన బాజప ప్రముఖుడు అన్నా మలైని, ఏపీ కోటాలో రాజ్యసభకు పంపాలని కూటమి ప్రభుత్వం అవగాహనకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఇక మిగిలిన రెండు స్థానాలను టీడీపీ తీసుకొని ఇప్పటికే నెల్లూరు ఎంపీగా గెలిచి ఆ పార్టీకి అంగబలం, ఆర్థిక బలం అందిస్తున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి కేంద్ర మంత్రి వర్గములో చోటు కల్పించవలసిందిగా సీఎం చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీని కోరినట్లు తెలిసింది.

**వేమిరెడ్డి చేస్తున్న సేవలే**

పారిశ్రామిక వేత్తలు, ప్రజా పాలకులు ఎందరో ఉన్నప్పటికీ నెల్లూరు జిల్లాలో వేమిరెడ్డి పుణ్య దంపతులు ప్రజలకు చేస్తున్న సేవల వల్లే భారతదేశ స్థాయికి తీసుకెళ్ళిందని చెప్పవచ్చు. ఇక్కడ ప్రజలకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. కానీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతమ్మలు ఇరువురు ప్రతి నిత్యం ప్రజా సేవలోనే దృష్టి సారించి విపిఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ తమదైన శైలిలో అనేక సేవలు చేస్తూ మరోవైపు టీడీపీ పార్టీ బలోపేతం కొరకు దృష్టి పెడుతున్న నేపథ్యంలో అధిష్టానంకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పైన ఫోకస్ పెట్టినట్లు తెలుస్తుంది. జిల్లాలో అనతి కాలములోనే వేమిరెడ్డి పుణ్య దంపతులు కీర్తిని కూడగట్టారు. అన్ని వర్గాలు ప్రజలతో, నాయకులతో మమేకంగా ఉంటూ సాగుతున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి పదవి వరించనున్న క్రమంలో టీడీపీ శ్రేణుల్లో ఆనందం వెల్లువిరుస్తుంది. కేంద్ర మంత్రిగా వేమిరెడ్డి త్వరలో పట్టం కట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయని పార్టీ వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తుంది.

# మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్ అరెస్ట్.. వెలుగులోకి భారీ అక్రమాస్తులు



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్‌ను అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ అధికారులు శనివారం అరెస్ట్ చేశారు. భారీ స్థాయిలో అక్రమ ఆస్తులు వెలుగులోకి రావడంతో సోదాల అనంతరం ఆయనను రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఏసీబీ అధికారులు నిర్వహించిన విస్తృత సోదాల్లో వంశీ మోహన్‌కు సంబంధించిన భారీ ఆస్తులు బయటపడ్డాయి. మొత్తం 19 ఇళ్ల స్థలాలను అధికారులు గుర్తించినట్లు సమాచారం. అలాగే వనస్థలిపురంలో విలాసవంతమైన ఇల్లు, మణికొండ, మజీద్‌బండ ప్రాంతాల్లో లగ్జరీ ఫ్లాట్లు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు.

**డిప్యూటీ కలెక్టర్ ఆస్తుల విలువ రూ.100 కోట్లకు పైగా..**

అదేవిధంగా ఇబ్రహీంపట్నం ప్రాంతంలో రెండు ఎకరాల ఫాం హౌస్ కూడా వెలుగులోకి వచ్చింది. బ్యాంక్ ఖాతాల్లో రూ.20 లక్షల డిపాజిట్లు, ఇంట్లో రూ.2.10 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, 122 గ్రాముల బంగారు ఆభరణాలను కూడా సీజ్ చేశారు. రెండు ఖరీదైన కార్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఏసీబీ అధికారుల అంచనా ప్రకారం బయటపడిన ఆస్తుల బహిరంగ మార్కెట్ విలువ రూ.100 కోట్లకు పైమాటేనని తెలుస్తోంది. అయితే అధికారిక రిజిస్ట్రేషన్ విలువ మాత్రం రూ.6.22 కోట్లుగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ వ్యత్యాసం కూడా దర్యాప్తులో కీలకంగా మారింది. వంశీ మోహన్‌పై భూకుంభకోణాలకు సంబంధించిన పలు ఆరోపణలు ఉన్నాయి. తన మేనమామ పేరిట 8 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ భూమి డీల్‌కు బదులుగా 10 ప్లాట్లను గిఫ్ట్ డీడ్ రూపంలో తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు అనుమానిస్తున్నారు.

**2019 నుంచి 2023 వరకు పలు అక్రమాలు**

2019 నుంచి 2023 వరకు శేరిలింగంపల్లి ఎమ్మార్వోగా పని చేసిన సమయంలోనే పలు అక్రమాలకు పాల్పడినట్లు ఆయనపై ఫిర్యాదులు నమోదయ్యాయి. ముఖ్యంగా సాహెబ్‌నగర్‌లో నాలుగు ప్లాట్లను అక్రమంగా రెగ్యులరైజ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారాలపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు. వంశీ మోహన్‌కు సన్నిహితంగా ఉన్న ఓ రియల్టర్ నివాసంలో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. అక్కడ కీలక పత్రాలు, భూముల లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు లభించినట్లు సమాచారం. ఈ కేసులో మరికొందరు అధికారుల పాత్రపై కూడా ఏసీబీ అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. తెలంగాణలో అధికారుల అవినీతి వ్యవహారాలపై ఏసీబీ దూకుడు పెంచిన నేపథ్యంలో ఈ అరెస్ట్‌కు ప్రాధాన్యం ఏర్పడింది. వంశీ మోహన్ కేసులో ఇంకా మరిన్ని సంచలన విషయాలు బయటపడే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

# ఎంఎంటీఎస్ ప్రయాణికులకు షాకింగ్ న్యూస్

## - భారీ సంఖ్యలో రైళ్ల రద్దు - రోజూ 28 సర్వీసుల వరకు




**హైదరాబాద్ సిటీ, (రాజధాని వార్తలు):** జంట నగరాల్లోని ఎంఎంటీఎస్ రైళ్లలో ప్రయాణించే వారికి షాకింగ్ న్యూస్. సుమారు ఆరు రోజుల పాటు భారీ సంఖ్యలో ఎంఎంటీఎస్‌లు, మెమో రైళ్లు రద్దయ్యాయి. మే 23, 24, 25, 30, 31, జూన్ 1 తేదీల్లో రోజూ 28 చొప్పున ఎంఎంటీఎస్ సర్వీసులు నిలిచిపోనున్నాయి. వీటితో పాటు ఈ నెల 24న 40 సర్వీసులు, 31న మరో 40 సర్వీసులు రద్దయ్యాయి. అకస్మాత్తుగా శనివారం నుంచి రైళ్లను రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే యంత్రాంగంపై ప్రయాణికుల సంఘాలు మండిపడుతున్నాయి. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఎంఎంటీఎస్, మెమూ రైళ్ల రద్దుతో సుమారు వారం రోజుల పాటు జంటనగరాల్లో ప్రయాణికులకు తిప్పలు తప్పేలా లేవు. కాగా, రద్దుకు కారణాలు ఆపరేషనల్ రీజన్స్ అని అధికారులు చెబుతున్నారు. మరోవైపు లోకోపైలెట్ల నియామక ప్రక్రియకు సంబంధించి గ్రూప్-బీ పరీక్షల తేదీలు దగ్గరపడుతుండగా, గ్రూప్-సీ లోకో పైలెట్లు తమ పదోన్నతి కోసం భారీ సంఖ్యలో పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిసింది. అందువల్లనే భారీ సంఖ్యలో రైళ్లను రద్దు చేసినట్లు సమాచారం.

# యూనిట్ ఇన్చార్జిల శిక్షణ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు



**గూడూరు, (రాజధాని వార్తలు):** మంగళగిరిలోని టీడీపీ కేంద్ర పార్టీ కార్యాలయం నందు ఈ నెల 22, 23 తేదీలలో యూనిట్ ఇంచార్జ్‌లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ తరగతులకు టీడీపీ అధిష్టానం ఆదేశానుసారం గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సూచనలు మేరకు నేడు గూడూరు నియోజకవర్గం నుండి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం నుండి హాజరైన టిడిపి నాయకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గంలో నుండి హాజరైన యూనిట్ ఇంచార్జ్‌లు అబ్దుల్ రహీమ్, రాఘవరెడ్డి, అల్లిహుస్సేన్, వెంకటేశ్వర్లు, సద్దాం, క్రిష్ణా రెడ్డి, అమరేంద్ర తదితరులున్నారు.

# ఆర్థికంగా వెనుకబడిన వారికి మాజీ సొసైటీ చైర్మన్ దామోదరరెడ్డి చేయుత



**తిరుపతి, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలో మాజీ సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదరరెడ్డి స్వగృహంలో వారి తండ్రి కీర్తిశేషులు కొడవలూరు రాధా కృష్ణారెడ్డి స్మృత్యర్థం ఆర్థికంగా వెనుకబడిన పదిహేను కుటుంబాలకు ఫలసరుకులు, కూరగాయలు, వస్త్రములు, పాదరక్షలు, గొడుగులు, రొక్కం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యుడు దీవి అనంతాచార్యులు మాట్లాడుతూ కీర్తిశేషులు కొడవలూరు రాధాకృష్ణారెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు దామోదరరెడ్డి వారి తండ్రి స్మృత్యర్థం ఎనభైవేల రూపాయల విలువ చేసే వస్త్రములు, ఫల సరుకులు, కూరగాయలు, రొక్కం, ఇద్దరు విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేయడం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. వైఖానస సంక్షేమ సంఘం నాయకులు వేదాంతం శ్రీనివాస యుగంధర్ మాట్లాడుతూ తండ్రికి ఉత్తమ గతులు లభించాలని ఇంతటి మహోన్నతమైన కార్యక్రమం చేయడం ముదావహమని, తదుపరి తరాలవారికి ఇది ఆదర్శము, ఆచరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో శేషాద్రి శర్మ, హేమంత్ కుమార్ శర్మ, శివకుమార్, నరేష్ శర్మ సాయిబాబు, శ్రీరామసేన సభ్యులు శేఖర్, వంశీ, పవన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ముసుగులు తొలగిన మతతత్వం!

'వారు నాకు ఓటు వేయలేదు. వారి బాగోగులకు నేను బాధ్యత వహించను'- పశ్చిమ బెంగాల్ శాసన సభకు కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యే లితేశ్ తివారీ అన్న మాటలవి. ఈ ఉద్ఘాటన మానవ ధర్మ ప్రేరిత మేనా? ఒక్క క్షణం ఆలోచించండి. ఆ మాటల్లోని అనైతికత, దుర్మార్గం అర్థమవుతుంది. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికైన ప్రజాప్రతినిధి అలా మాట్లాడవచ్చునా? పరిపాలన, పౌరసత్వ హక్కులు ఇప్పుడు మతపరమైన ఓటింగ్ సరళిపై ఆధారపడి ఉన్నాయని ఆ ప్రజాప్రతినిధి ప్రభావశీలంగా సూచించడమే కాదూ ఆ ప్రకటన? ముస్లింలు తనకు ఓటు వేయనప్పుడు తాను ప్రాతినిధ్యం వహించేందుకు వారు సరైన అర్హులు కారని ఆ బెంగాలీ ఎమ్మెల్యే ఆ మాటలతో చెప్పకనే చెప్పాడు. రవీంద్రుడి ఆత్మ క్షోభించి ఉంటుంది. విశాల భారతావని ఆ మహాకవిని మరచిపోనట్లయితే కొత్త 'ప్రజాప్రతినిధి' కుత్సిత పలుకులకు భగ్గుమనేది కాదూ? అలా జరగలేదు! ఇదే, బహుశా, ఈ బెంగాల్ ముచ్చటలోని అత్యంత ఆందోళనకరమైన విషయం. వర్తమాన భారతదేశంలో నేడు మనం కంటున్నవీ వింటున్నవీ కేవలం మతతత్వ రాజకీయాలు కావు. అవి ఇంతకు ముందు కూడా ఉన్నాయి. ఇప్పుడు మనం చూస్తోంది మతతత్వ రాజకీయాల సర్వవ్యాపకత్వం. అవును, అవి సర్వసాధారణమైపోయాయి. ఆ బెంగాలీ అన్న మాటలను గతంలో ఎవరైనా వదరి ఉంటే వారి రాజకీయ జీవితాలకు అవి భరతవాక్యాలు అయి వుండేవి. అయితే ఇప్పుడు అవి కేవలం ఎన్నికల ప్రలాపమని, పట్టించుకోవల్సినంత ముఖ్యమైనవి ఏ మాత్రం కావని కొట్టివేస్తున్నారు! మత ప్రాతిపదికన ప్రజలను సమీకరించేందుకు రాజకీయులు ఇంకెంత మాత్రం సంకోచించడం లేదు. గతంలో గోప్యంగా చేసిన ఆ పనిని ఇప్పుడు బాహాటంగా అడ్డూ అదుపులేని రీతిలో నిస్సంకోచంగా చేస్తున్నారు. అందుకే కాబోలు భారత జాతీయ కాంగ్రెస్‌ను 'కొత్త ముస్లిం లీగ్' అని కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు అభివర్ణించారు. రిజిజు వ్యాఖ్య వెనుక ఉన్న వాదన ఏమిటో నిశితంగా చూద్దాం. అసోం, బెంగాల్ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు అందరూ దాదాపుగా ముస్లిం అభ్యర్థులే అయినందున కాంగ్రెస్ ఒక మతతత్వ పార్టీగా పరిణమించింది. అవును, అసోంలో ఎన్నికైన 19 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో 18 మంది ముస్లింలే. అలాగే బెంగాల్‌లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు ఇరువురూ ముస్లింలే. సరే, కేరళలో కాంగ్రెస్ మిత్రపక్షం ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఎన్నికల్లో జయాపజయాలను ప్రభావశీలంగా నిర్ణయించే రాజకీయ శక్తి. అయితే కాంగ్రెస్‌ను మతతత్వ పార్టీగా నిందిస్తున్నవారు ఒక వాస్తవాన్ని విస్మరిస్తున్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు 650 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వారిలో అత్యధికులు ముస్లిమేతరులే. అయినప్పుడు కాంగ్రెస్ మతతత్వ పార్టీ ఎలా అయింది? ఆ ప్రశ్నకు సమాధానం అంక గణితంలో కాకుండా రాజకీయ సందేశం- ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేందుకు చేసే ప్రసంగాలు, ప్రకటనలు సామాజిక మాధ్యమాల్లో జరిగే ప్రచారంలో ఉన్నది. ముస్లింల రాజకీయ ప్రాతినిధ్యాన్ని అనుమానాస్పదం చేయడమే అసలు లక్ష్యం. ప్రధానస్రవంతి ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులుగా ముస్లిం అభ్యర్థులు చెప్పుకోదగిన సంఖ్యలో ఎన్నికైనప్పుడు సదరు పార్టీపై మతతత్వ పార్టీ అనే ముద్ర వేయడమే అటువంటి వ్యాఖ్యలు చేసేవారి అభీష్టం. మైనారిటీ వర్గాల ప్రాతినిధ్యాన్ని చట్టవిరుద్ధం చేయడం, మెజారిటీ వర్గ ఆధిపత్యాన్ని జాతీయ వాదంగా చూపడమే రిజిజు వ్యాఖ్య పరమార్థం. ఈ రాజకీయ విలోమం చాలా చాలా ప్రమాదకరమైనది. బెంగాల్‌లో సువేందు అధికారి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన హిందువులకు బీజేపీకి ఓటువేయమని బహిరంగంగా విజ్ఞప్తి చేశారు. గెలిచిన తరువాత వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే ఏ ప్రతిపక్ష నాయకుడు అయినా పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ముస్లిం ఓటర్లకు తమ పార్టీకి ఓటువేయమని విజ్ఞప్తి చేసి ఉంటే ఏమయి వుండేది? లౌకికవాదాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత హిందువులపైనే ఎందుకు మోపుతున్నారని పలువురు తరచు ప్రశ్నిస్తున్నారు. ముస్లిం ఓటర్లు ప్రధానంగా ముస్లిం అభ్యర్థులకే ఎందుకు ఓటు వేస్తున్నారు? ముస్లిం ఓటర్లు అత్యధికంగా ఉన్న నియోజకవర్గం నుంచి హిందూ అభ్యర్థి విజయం సాధించగలడా? ఇవి న్యాయబద్ధమైన ప్రశ్నలే. వీటికి సమాధానం ఒక రాజకీయ వాస్తవాన్ని గుర్తించడంలో ఉన్నది: భారత జనాభాలో హిందువులు 80 శాతంగా ఉన్నారు. పరిపూర్ణ భద్రతా భావంతో నిండు ఆత్మ విశ్వాసంతో ఉన్న మెజారిటీ హిందువులు మాత్రమే దేశం మెజారిటేరియన్ జాతీయవాదంలోకి జారిపోకుండా నివారించగలరు. సరే, లౌకికవాదం బలహీనపడడం బీజేపీతో మాత్రమే ఆరంభమయిందా? అలా భావించడం, ఆ సంక్షోభానికి ఆ పార్టీనే తప్పుపట్టడమంటే ఆత్మ వంచన చేసుకోవడమే అవుతుంది. లౌకికవాద పార్టీలుగా పరిగణన పొందుతున్న రాజకీయ పక్షాలు రెండు చారిత్రక తప్పిదాలకు పాల్పడ్డాయి. ముస్లింల సామాజిక పురోగతి, ఆర్థికాభ్యుదయానికి చిత్తశుద్ధితో కృషి చేయకుండా వారిని తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ ఓటు బ్యాంకుగా చూడడం మొదటి చారిత్రక నేరం. మితవాద ముస్లిం మతాచార్యుల ఒత్తిడికి లొంగిపోయి షాబానో కేసు తీర్పును కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడమైనా, లేదా ప్రాంతీయ పార్టీలు తమ ప్రతీకాత్మక రాజకీయాల ద్వారా ముస్లింల అభద్రతా భావాన్ని స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడమైనా ముస్లింలకు తరచు పంపుతున్న సందేశం: మాకు ఓటు వేయండి. మిమ్ములను హిందూ మితవాదుల నుంచి సంరక్షిస్తాం. సంరక్షణ రాజకీయంగా మారింది. అయితే సాధికారత అరుదుగా లభించింది. లౌకికవాద పార్టీలు పాల్పడిన రెండో చారిత్రక తప్పిదం కూడా మొదటిదాని వలే లౌకికవాద విలువలకు తీవ్ర నష్టం చేసింది.

# ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ బ్యాంకింగ్‌పై అవగాహన



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** కిషోరి బాలికలకు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ బ్యాంకింగ్ మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిషోరి బాలికల సమగ్ర వికాసాన్ని లక్ష్యంగా పెట్టుకుని నిర్వహిస్తున్న కిషోరి వికాసం వేసవి కార్యక్రమాలలో భాగంగా సామర్లకోట మండలం భాస్కర్ నగర్ కాలనీలో కిషోరి బాలికలకు ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ చెల్లింపులు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు, సీడీపీఓ జి ఉష అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, నేటి సమాజంలో బాలికలు విద్యతో పాటు ఆర్థిక అక్షరాస్యతను కూడా అలవరచుకోవడం అత్యంత అవసరమన్నారు. బాలికలు చిన్న వయస్సు నుంచే పొదుపు అలవాటు, డబ్బు నిర్వాణ, బ్యాంకింగ్ సేవల వినియోగంపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఆర్థికంగా స్వావలంబులు కావచ్చని తెలిపారు ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాల నిర్వహణ, సేవింగ్స్ ప్రాముఖ్యత, ఏటీఎం కార్డుల వినియోగం, పాస్‌బుక్ నిర్వహణ, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, యూపీఐ లావాదేవీలు, ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి డిజిటల్ చెల్లింపుల వినియోగంపై బాలికలకు వివర ణాత్మకంగా తెలియజేశారు. డిజిటల్ లావాదేవీల సమయంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, బ్యాంక్ పిన్ నంబర్లు ఇతరులతో పంచుకోరాదని సూచించారు. అలాగే బాలికల భవిష్యత్తు భద్రత కోసం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సుకన్య సమృద్ధి యోజన, బాలికల విద్యా ప్రోత్సాహక పథకాలు, మహిళా సాధికారత పథకాలు, పొదుపు పథకాలపై సమగ్ర అవగాహన కల్పించారు.

ప్రభుత్వ పథకాలపై సరైన సమాచారం ఉంటే బాలికలు విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో మరింత పురోగతి సాధించగలరని తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణపై కూడా ఆయన ప్రత్యేకంగా వివరించారు. ఈ సందర్భంగా బాలిక లకు వ్యక్తిత్వ వికాసం, విద్యా ప్రాధాన్యత, ఆరోగ్య సంరక్షణ, సామాజిక బాధ్యతలపై కూడా సూచనలు చేశారు. సమాజ అభివృద్ధిలో బాలికల పాత్ర ఎంతో కీలకమని, వారు విద్యతో పాటు ఆర్థికంగా మరియు సామాజికంగా బలపడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కిషోరి బాలికలు పలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్య క్రమం బాలికల్లో మంచి అవగాహన కల్పించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ ఉమా దేవి, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది బి లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక మహిళలు, కిషోరి బాలికలు పాల్గొన్నారు.

# జగన్ అన్నా.. నిజం అన్నా.. అంత భయమా అమాత్యా?

- జగన్ చేసిన వ్యాఖ్యలకు సమాధానం చెప్పాలి గానీ వ్యక్తిగత దాడులా?
- ప్రజలకు నిజాలు తెలియకుండా డైవర్షన్ పాలిటిక్స్ ఎందుకు?
- రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి : జమ్మలమడక నాగమణి



**కాకినాడ రూరల్, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ముందుంచారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడుక నాగమణి పేర్కొన్నారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆమె కూటమి ప్రభుత్వ పనితీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ చేసిన వ్యాఖ్యలపై సమాధానం చెప్పాల్సిన మంత్రులు, వాస్తవాలను ఖండించలేక వ్యక్తిగత విమర్శలకు దిగడం సిగ్గుచేటని ఆమె మండిపడ్డారు. మంత్రి ఇందిరపు అచ్చంనాయుడు, గొట్టిపాటి రవికుమార్, కొల్లు రవీంద్ర చేస్తున్న వ్యాఖ్యలు చూస్తుంటే "గురువింద తన కింద నలు పెరుగదు" అన్న సామెత గుర్తుకు వస్తోందన్నారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సొంత నియో జకవర్గంలోనే మైనర్ బాలికపై అఘాయిత్యం జరగడం దురదృష్టకరమని, రెండు మూడు నెలల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. మహిళా హోంమంత్రి ఉన్నప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఆ వైఫల్యా లను కప్పిపుచ్చుకునేందుకే జగన్‌పై మంత్రులు అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. జగన్ వ్యాఖ్యల్లో తప్పులుంటే వాటిపై స్పందించాల్సిందిపోయి, ప్రజల దృష్టి మళ్లించే రాజకీయాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 24 గంటలు మద్యం ఏరులై పారుతోందని, ఫలితంగా ప్రజలు మత్తులో మునిగిపోతున్నారని నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం మత్తుతో ప్రమాదాలు పెరుగుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కాకినాడ రూరల్ మండలం కొవ్వూరు బైపాస్ రోడ్డులో జరిగిన ప్రమాదానికి డ్రైవర్ అతిగా మద్యం సేవించడమే కారణమని ఆమె ఆరోపించారు. మట్టి, ఇసుక, గ్రావెల్ దోపిడీ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోందని, ఎమ్మెల్యేలు వాటాల పంపకాలతో బిజీగా ఉన్నారని విమర్శించారు. తూర్పుగోదావరి జిల్లా కోరుకొండలో మట్టి మాఫియా రవాణా కారణంగా ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయిన ఘటనను ప్రస్తావిస్తూ ప్రభుత్వం చలనం లేకుండా వ్యవహరిస్తోందన్నారు. అంతేకాకుండా, స్వర్గీయ ఎన్టీ రామారావు ఆత్మ క్షోభించేలా పార్టీని స్వాధీనం చేసుకున్నది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. కాపు నేత వంగవీటి మోహన్ రంగా హత్యను రాజ కీయ లబ్ధి కోసం ఉపయోగించుకున్న విషయాన్ని ప్రజలు మరచిపోలేదన్నారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో జగన్‌కు సంబంధం ఉందని నిరూపించేందుకు ఎన్నో ప్రయత్నాలు విఫలమయ్యాయని, చివరకు కుటుంబంలోనే విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేశారని నాగమణి ఆరోపించారు. "రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవాలను ప్రజలకు తెలి యజేస్తే ఎందుకు అంత భయం? జగన్ చెప్పింది నిజం కాదంటే వాస్తవాలతో ఖండించండి. కానీ వ్యక్తిత్వ హననానికి దిగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఆమె స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్‌లో హరీశ్‌రావు ఫ్యూచర్ ఏంటో ఆయనకే తెలియదు.. మంత్రి పొంగులేటి సెటైర్లు



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** మాజీమంత్రి హరీశ్‌రావుపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా నుంచి ఫ్యూచర్ సిటీని ఆపేస్తామంటూ హరీశ్‌రావు ఎలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పొంగులేటి పోస్టు పెట్టారు. బీఆర్ఎస్‌లో హరీశ్‌రావు ఫ్యూచర్ ఏంటో ఆయనకే తెలియదు అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ భూములపై అమెరికాలో ఎవరికైనా ఒప్పందాలు చేసుకున్నారా..? అంటూ నిలదీశారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఒక్క మెట్రో స్టేషన్ కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా కొత్త నగరాన్ని నిర్మిస్తోందని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబం ఫాంహౌస్‌లు కట్టుకుందని.. కానీ తాము రాష్ట్ర భవిష్యత్తు కోసం ఫ్యూచర్ సిటీ కడుతున్నామని ఉద్ఘాటించారు. మూసీప్రక్షాళన, లగచర్ల ఇండస్ట్రీస్‌కు బీఆర్ఎస్ నేతలు అడ్డుపడ్డారని ఆగ్రహించారు. యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నాలను కుట్రలతో అడ్డుకున్నారని ఫైర్ అయ్యారు. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశం గర్వించే విధంగా తాము ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు రాజకీయ భవిష్యత్తు ఖతం చేయాలని బీఆర్ఎస్ నేతలే చూస్తున్నారని సెటైర్లు గుప్పించారు. 'బీఆర్ఎస్‌కు ఫ్యూచర్ లేదు.. ఫ్యూచర్ సిటీకి తిరుగులేదు' అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు.

# సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప అన్నారు. శుక్రవారం పెద్దాపురం తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలకు సంబంధించి అర్జీలను ఎమ్మెల్యే చినరాజప్పకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమ స్యలపై నాయకులు, కార్యకర్తలు దృష్టి సారించి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజా సూరి బాబురాజు, బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, నూనె రామారావు, పాలకుర్తి శ్రీనుబాబు, వల్లూరి దొరబాబు, బలుసు వాసు, గోల్తి సత్యనారాయణ, రేలంగి వెంకట్రావు, తాతపూడి అరుణ్ వంశీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతో విద్యార్థులు ముందుకెళ్ళాలి

- పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్ధ శ్రీనివాస్



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** నేటితరం విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని, సైన్స్ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్ధ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పెద్దాపురం యాసలపు సూర్యారావు భవనంలో జరుగుతున్న పిసిసి సమ్మర్ క్యాంపులో భాగంగా శుక్రవారం సైన్స్ టాయ్స్, సైన్స్ ఇంద్రజాలాన్ని ప్రదర్శన చేసి విద్యార్థులతో చేయించారు. విద్యార్థులు అందరూ సైన్స్‌కి సంబంధించిన ఆధారాలు నిరూపణతోనే సమాజాన్ని అర్థం చేసుకోవాలన్నారు. భూమి ఆకర్షణ శక్తి గమనాన్ని అందరూ అర్థం చేసుకోవాలని కోరారు. శాస్త్రీయ భావాలతో ఉండడం ద్వారా మాత్రమే విద్యార్థులు అభివృద్ధి, సమాజ అభివృద్ధి జరుగుతుందని, సమాజ అభివృద్ధిలో విద్యార్థుల భాగస్వామ్యమే ప్రధానమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్, నెక్కల అనూష, జశ్విత, తేజ, సాయి, లలిత, లావణ్య, మహాపాదిన నవ్య, సహస్ర, మెర్సీ, సందీప్, యోగేశ్వర్, కామేష్, సోహిత్, విమలరాణి, నరసింహమూర్తి, సత్యనారాయణ తదితరులు వాలంటీర్‌లుగా పాల్గొన్నారు.

# అమరావతి నిర్మాణంపై వైసీపిది అనవసర రాద్ధాంతం



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** అమరావతి నిర్మాణంపైన, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంపై వైసీపీ రాద్దాంతం చేస్తున్నాయని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ధ్వజమెత్తారు. పెద్దాపురం క్యాంపు కార్యాలయంలో ఆయన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పాలన కొనసాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో రాష్ట్ర రాజధాని నిర్మాణం, పోలవరం వంటి పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి నాయకులు, కార్యకర్తలు తీసుకు వెళ్ళాలన్నారు. పోలవరం 2027 నాటికి పూర్తి కానుందన్నారు. ప్రభుత్వ సహకారంతో నియోజక వర్గంలో ఆసుపత్రులు, దేవాలయాల నిర్మాణాలను సైతం అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టనున్నారన్నారు. ఇప్పటి వరకు సీఎం రిలీఫ్ ఫండ్‌లో భాగంగా సుమారు రూ. 3కోట్లు అర్హులకు అందజేశామన్నారు. ఈ నెలాఖరున పెద్దాపురం నియోజకవర్గంలో జరిగే మినీ మహానాడును విజయవంతం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, రాజా సూరిబాబు రాజు, నూనే రామారావు, బడుగు శ్రీకాంత్, అడబాల కుమార స్వామి, బలుసు వాసు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేన్స్ ఫెస్టివల్‌లో మాజీ మిస్ వరల్డ్ సందడి.. ఈసారి మరో అదిరిపోయే ఔట్ ఫిట్‌తో!




ప్రపంచ ప్రసిద్ధ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026 వేడుకల్లో భారతీయ అందాల రాశి, గ్లోబల్ ఐకాన్ ఐశ్వర్య రాయ్ బచ్చన్ తన సరికొత్త లుక్‌తో అందరినీ మంత్రముగ్ధులను చేసింది. ఈ ప్రతిష్టాత్మక వేడుకల్లో ఈమె 24వ సారి అడుగు పెట్టింది. తన సెకండ్ అప్పియరెన్స్‌తో రెడ్ కార్పెట్‌పై సరికొత్త ఫ్యాషన్ ట్రెండ్ సెట్ చేసింది. తన కూతురు ఆరాధ్యతో కలిసి వచ్చిన ఐశ్వర్య రాయ్.. బ్లష్ పింక్ కలర్ గౌన్‌లో దేవకన్యలా మెరిసిపోతూ కెమెరాలకు పోజులిచ్చింది. ఆ విశేషాలు ఇలా వున్నాయి.

**పింక్ గౌనులో దేవకన్యలా ఐశ్వర్య:**

ఫ్రెంచ్ రివేరాలో జరిగిన లోరియల్ పారిస్ 'లైట్స్ ఆన్ విమెన్స్ వర్త్' ఈవెంట్‌లో ఐశ్వర్య రాయ్ ఒక అద్భుతమైన బ్లష్ పింక్ సోఫీ కోచర్ గౌనును ధరించింది. ఈ డ్రెస్ డిజైన్, ఐశ్వర్య బాడీ షేప్‌కు పక్కాగా సరిపోయేలా చాలా స్టైలిష్‌గా చెక్కబడింది. ఇక దీనికి తోడు ఆమె భుజాల నుండి కిందకు జాలువారుతున్న పింక్ కలర్ కేప్ ఈ ఔట్‌ఫిట్‌కు ఒక ఫెయిరీ టేల్ లుక్‌ను తీసుకు వచ్చింది.

**ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్న కొత్త స్టైల్:**

ఇక ఈసారి ఐశ్వర్య కేవలం డ్రెస్‌తోనే కాకుండా తన హెయిర్ స్టైల్, గ్లామరస్ మేకప్‌తో కూడా అందరినీ ఫిదా చేసింది. గత కొన్ని లుక్స్‌తో పోలిస్తే, ఈ లుక్‌లో ఐశ్వర్య చాలా కొత్తగా, మరింత అందంగా కనిపించిందని సోషల్ మీడియాలో నెటిజన్లు తెగ పొగిడేస్తున్నారు. "అసలైన కేన్స్ ఫ్యాషన్ మూమెంట్ అంటే ఇదే!" అంటూ ఈ పిక్స్ వైరల్ చేస్తున్నారు.

**ఈ డ్రెస్ ధర ఎంతో తెలుసా?:**

అంతర్జాతీయ బ్రాండ్ 'సోఫీ కోచర్' అఫీషియల్ వెబ్‌సైట్ సమాచారం ప్రకారం, ఐశ్వర్య ధరించిన ఈ ప్రత్యేకమైన గౌను ధర సుమారు 3,700 యూఎస్ డాలర్లు ఉంటుంది. అంటే మన ఇండియన్ కరెన్సీలో దాదాపు రూ. 3.5 లక్షల రూపాయలు అన్నమాట. ఇక అంత భారీ ఖరీదైన డ్రెస్‌లో ఐశ్వర్య రాయ్ రాయల్ లుక్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. అంతకుముందు రాయల్ బ్లూ మ్యాజిక్: ఈ పింక్ డ్రెస్‌కంటే ముందే, ఇదే కేన్స్ వేడుకల్లో ఐశ్వర్య రాయ్ రాయల్ బ్లూ కలర్ అమిత్ అగర్వాల్ కోచర్ గౌనులో మెరిసింది. ఆ డ్రెస్ కూడా పెద్ద సంచలనమే సృష్టించింది. ఒకదాని తర్వాత ఒకటి ఇలా బ్యాక్ టు బ్యాక్ అదిరిపోయే ఔట్‌ఫిట్స్‌తో ఐశ్వర్య రాయ్ ఈ ఏడాది కేన్స్ ఫెస్టివల్‌ను పూర్తిగా తన సొంతం చేసుకుందని చెప్పాలి. వయసు పెరుగుతున్నా ఐశ్వర్య రాయ్ బచ్చన్ గ్లామర్, స్టైల్ ఏమాత్రం తగ్గలేదని ఈ కేన్స్ 2026 వేడుకలు మరోసారి నిరూపించాయి. ఇక ఫ్యాషన్ ప్రపంచంలో ఆమె రేంజ్ వేరని ఈ సరికొత్త పింక్ గౌన్ లుక్ చూస్తే ఎవరికైనా అర్థమైపోతుంది. ఇక ఐశ్వర్య ఇలాంటి వండర్స్ ఇంకెన్ని క్రియేట్ చేస్తుందో చూడాలి.

# రౌడీ హీరోకు ఈసారి డబుల్ బీట్.. రౌడీ జనార్ధనలో మ్యూజిక్ సంచలనం!



టాలీవుడ్‌లో వరుస ప్రయోగాలతో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను సొంతం చేసుకున్న విజయ్ దేవరకొండ ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. డైరెక్టర్ రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న గ్రామీణ యాక్షన్ డ్రామా రౌడీ జనార్ధనపై ఇప్పటికే ఇండస్ట్రీలో మంచి బజ్ నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మ్యూజిక్ అప్డేట్ సినీ వర్గాల్లో మరింత చర్చకు దారి తీసింది. రౌడీ జనార్ధన సినిమాకు ఇద్దరు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్లు కలిసి పనిచేస్తుండటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే మలయాళ బ్లాక్‌బస్టర్ భ్రమయుగంతో తన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌కి ప్రశంసలు అందుకున్న క్రిస్టో జేవియర్ ఈ సినిమాకు రీరికార్డింగ్ బాధ్యతలు చేపట్టగా, ఇప్పుడు బాలీవుడ్ మ్యూజిక్ సెన్సేషన్ విశాల్ మిశ్రా కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. ఆయన ప్రధానంగా పాటలకు స్వరాలు సమకూర్చనున్నట్లు సమాచారం. సినిమా మేకింగ్‌లో మ్యూజిక్‌కు ఎంత ప్రాధాన్యం ఉంటుందో తెలిసిందే. ముఖ్యంగా ఇంటెన్స్ యాక్షన్ డ్రామాల్లో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కథనాన్ని మరోస్థాయికి తీసుకెళ్తుంది. అలాంటి విభాగంలో క్రిస్టో జేవియర్‌కు ఉన్న ప్రత్యేక గుర్తింపు రౌడీ జనార్ధన సినిమాకు ప్లస్ కానుందని భావిస్తున్నారు. మరోవైపు, మెలోడీలతో పాటూ ఎమోషనల్ ట్రాక్స్‌లో తనదైన ముద్ర వేసిన విశాల్ మిశ్రా ఎంట్రీతో ఈ సినిమాలోని సాంగ్స్‌పై కూడా అంచనాలు పెరిగాయి. రెండు విభిన్న స్టైల్స్ ఉన్న మ్యూజిక్ డైరెక్టర్లు ఒకే సినిమాకు పని చేయడం అరుదైన విషయమనే చెప్పాలి. దీంతో ఈ సినిమా ఆడియో పరంగా కూడా ప్రత్యేక అనుభూతిని అందించబోతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా విజయ్ దేవరకొండ లుక్, గ్రామీణ నేపథ్యంలోని యాక్షన్ ఎలిమెంట్స్ సినిమాకు కొత్త ఫీల్ తీసుకొచ్చాయి. ఈ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాను ఈ ఏడాది డిసెంబర్‌లో రిలీజ్ చేయాలనే టార్గెట్‌తో చిత్రబృందం వేగంగా పనులు కొనసాగిస్తోంది. ఇదిలా ఉంటే, విజయ్ దేవరకొండ ప్రస్తుతం రెండు సినిమాలను సమాంతరంగా పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నారు. డైరెక్టర్ రాహుల్ సాంకృత్యన్ తెరకెక్కిస్తున్న రణబాలి ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకున్నట్లు సమాచారం. ఆ సినిమాను సెప్టెంబర్ 11న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

మరోవైపు రౌడీ జనార్ధన కూడా వేగంగా షూటింగ్ జరుపుకుంటుండటంతో ఈ ఏడాదిలోనే విజయ్ నుంచి రెండు పెద్ద సినిమాలు రావచ్చన్న అంచనాలు అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతున్నాయి. ముఖ్యంగా మాస్ యాక్షన్, విలేజ్ బ్యాక్‌డ్రాప్, స్ట్రాంగ్ మ్యూజిక్, విజయ్ దేవరకొండ ఎనర్జీ.. ఇవన్నీ కలిసి రౌడీ జనార్ధనను టాలీవుడ్‌లో మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్స్‌లో ఒకటిగా నిలబెడుతున్నాయి.

# ఓటీటీలోకి ధనుష్ కర.. స్ట్రీమింగ్ ఎప్పుడు? ఎక్కడంటే?




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులను పలకరిస్తుంటారు. ధనుష్ క్రేజీ బ్యూటీ మమితా బైజు జంటగా నటించిన తాజా చిత్రం 'కర'. ఏప్రిల్ 30న థియేటర్లలో విడుదలైన ఈ సైకలాజికల్ యాక్షన్ డ్రామా మూవీ ఇప్పుడు ఓటీటీ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ సినిమా డిజిటల్ రిలీజ్ డేట్‌ను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది. థియేటర్లలో మిస్ అయిన వారు ఇంట్లోనే కూర్చుని ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను ఎప్పుడు చూడొచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.

**స్ట్రీమింగ్ ఎప్పుడు? ఏ ఏ భాషల్లో?:**

గత కొన్ని రోజులుగా 'కర' సినిమా ఓటీటీ రిలీజ్ గురించి సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వినిపించాయి. వాటన్నింటికీ తెరదించుతూ నెట్‌ఫ్లిక్స్ క్లారిటీ ఇచ్చేసింది. ఈ నెల 28వ తేదీ (మే 28) నుంచి ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇక కేవలం తమిళంలోనే కాకుండా తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో కూడా ఈ చిత్రం అందుబాటులోకి రాబోతోంది. కాబట్టి అన్ని భాషల ప్రేక్షకులకు ఇది గుడ్ న్యూస్ అని చెప్పాలి.

**అసలు కథేంటంటే?:**

ఈ సినిమా కథ 1990ల కాలంలో సాగుతుంది. ఇందులో 'కర స్వామి' (ధనుష్) ఒక పల్లెటూరి దొంగ. తండ్రి కోదండం (కేఎస్ రవికుమార్)తో గొడవపడి ఇల్లు వదిలి వచ్చేస్తాడు. ఇక సొంతంగా ఒక హోటల్ పెట్టుకోవాలనేది కర ఆశ. కానీ బ్యాంకులు అతడికి లోన్ ఇవ్వవు. అదే సమయంలో ఊరిలో ఉన్న తన తండ్రి మరణిస్తాడు. తన తండ్రి చావుకు, ఊరిలోని రైతుల కష్టాలకు బ్యాంక్ వ్యవహార శైలే కారణమని కర తెలుసుకుంటాడు.

**బ్యాంకులే టార్గెట్‌గా రాబరీలు:**

చాశ్రీంశీ =ఘుఎ - పూజా- మృణాల్ మధ్య ఇరుక్కుపోయిన వరుణ్ ధావన్ బ్యాంకుపై పగ పెంచుకున్న కర.. అదే బ్యాంకు శాఖల్లో వరుసగా దొంగతనాలకు పాల్పడుతుంటాడు. మరి కర చేసిన ఈ బ్యాంకు దొంగతనాలను డీఎస్పీ భరతన్ (సూరజ్ వెంజరమూడు) ఎలా అడ్డుకున్నాడు? ఈ కథలోకి బ్యాంకు మేనేజర్ ముత్తు సెల్వన్ (జయరామ్) ఎలా వచ్చాడు? అసలు కర బ్యాంకుల ఆట ఎలా కట్టించాడు? అనే విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. బాక్సాఫీస్ టాక్ ఎలా ఉందంటే?: 'పోర్ తొళిల్' వంటి సూపర్ హిట్ థ్రిల్లర్‌ను అందించిన దర్శకుడు విఘ్నేష్ రాజా ఈ సినిమాను తెరకెక్కించారు. భారీ అంచనాల మధ్య థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రానికి మిక్స్‌డ్ టాక్ వచ్చింది. అందువల్ల బాక్సాఫీస్ దగ్గర ఆశించిన స్థాయిలో కలెక్షన్లు రాబట్టలేకపోయింది. కానీ థ్రిల్లర్ సినిమాలకు ఓటీటీలో మంచి రెస్పాన్స్ వస్తుంది కాబట్టి, నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమాకు మంచి ఆదరణ దక్కే అవకాశం ఉంది. థియేటర్లలో ఆశించిన స్థాయిలో ఆడకపోయినా, ధనుష్ నటన మరియు విఘ్నేష్ రాజా టేకింగ్ కోసం ఈ సినిమాను ఒకసారి తప్పకుండా చూడొచ్చు. ఇక ముఖ్యంగా యాక్షన్, సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలను ఇష్టపడే వారికి 'కర' మంచి ఛాయిస్ అవుతుంది. మరి లేట్ చేయకుండా ఈ మే 28న నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమాను చుసేందుకు రెడీ అవ్వండి.

# పూజా- మృణాల్ మధ్య ఇరుక్కుపోయిన వరుణ్ ధావన్



బాలీవుడ్‌లో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్‌కు ప్రత్యేకమైన గుర్తింపు తీసుకొచ్చిన డైరెక్టర్ డేవిడ్ ధావన్ మరోసారి తన ట్రేడ్‌మార్క్ కామెడీ, కన్ఫ్యూజన్, రొమాన్స్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న హై జవానీ తో ఇష్క్ హోనా హై సినిమా ట్రైలర్ తాజాగా విడుదలై సోషల్ మీడియాలో మంచి బజ్‌ను సృష్టిస్తోంది. ఈ సినిమాలో వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్, పూజా హెగ్డే ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, జూన్ 5, 2026న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇప్పటికే సాంగ్స్, పోస్టర్లు మంచి రెస్పాన్స్ తెచ్చుకోవడంతో ట్రైలర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా రిలీజైన ట్రైలర్ చూస్తుంటే సినిమా ఫుల్ లెంగ్త్ కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిందనే విషయం స్పష్టమవుతోంది. కథలో వరుణ్ ధావన్ పాత్ర ఇద్దరు అమ్మాయిల మధ్య చిక్కుకుని వ్యక్తిగా, దాని ద్వారా ఎదురయ్యే సిట్యుయేషన్స్ హైలైట్‌గా కనిపిస్తున్నాయి. ఒకవైపు పాత ప్రేమ, మరోవైపు కొత్త రిలేషన్‌షిప్ మధ్య అతని పాత్ర పడే ఇబ్బందుల్ని చాలా హాస్యభరితంగా చూపించారు. ముఖ్యంగా పూజా హెగ్డే, మృణాల్ ఠాకూర్ పాత్రలు వరుణ్‌కు ప్రెగ్నెన్సీ విషయాన్ని చెప్పే సీన్ ట్రైలర్‌లో పెద్ద కామెడీ మోమెంట్‌గా నిలిచింది. పెళ్లి భయాలు, ప్రేమలో వచ్చే అపార్థాలు, ఫ్యామిలీ కన్ఫ్యూజన్ వీటన్నింటినీ మిక్స్ చేసి డైరెక్టర్ డేవిడ్ ధావన్ తన పాత స్టైల్‌ను మళ్లీ తెరపైకి తీసుకొచ్చినట్టు కనిపిస్తోంది. కలర్‌ఫుల్ విజువల్స్, ఫాస్ట్ పేస్డ్ కామెడీ, ఎమోషనల్ ఫ్యామిలీ మూమెంట్స్ ట్రైలర్‌కు మరింత బలాన్ని చేకూర్చాయి. ఇక మ్యూజిక్ కూడా ఈ సినిమాకు మెయిన్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. 90స్ సూపర్ హిట్ సాంగ్ చునారీ చునారీని రీమిక్స్ రూపంలో మళ్లీ వినిపించడం నాస్టాల్జిక్ ఫీల్‌ను తెచ్చింది. అలాగే ఇప్పటికే విడుదలైన వావ్, తేరా హో జాన్, వ్యాహ్ కర్వాదో జీ సాంగ్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ప్రేక్షకుల్లో మంచి క్రేజ్‌ను సంపాదించాయి. ముఖ్యంగా వెడ్డింగ్ థీమ్‌తో వచ్చిన వ్యాహ్ కర్వాదో జీ యూత్ లో డాన్స్ ఫేవరెట్‌గా మారింది.

ఈ సినిమాలో చంకీ పాండే, జిమ్మీ షెర్గిల్, మౌనీ రయ్, అలీ అస్గర్ కీలక పాత్రల్లో కనిపిం చనుండటంతో కామెడీకి మరింత బలం చేకూరనుంది. ఇదే సమయంలో డేవిడ్ ధావన్–వరుణ్ ధావన్ కాంబినేషన్‌లో ఇది నాలుగు సినిమా కావడం కూడా స్పెషల్ ఎట్రాక్షన్‌గా మారింది. నిర్మాత రమేష్ తారని నిర్మిస్తున్న ఈ సినిమా కామెడీ, మ్యూజిక్, రొమాన్స్, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన పక్కా సమ్మర్ ఎంటర్‌టైనర్‌గా నిలుస్తుందనే అభిప్రాయం ట్రైలర్ తర్వాత బలంగా వినిపిస్తోంది.

# వరి సాగులో రైతులు అప్రమత్తంగా ఉండాలి

## - జూలై 31లోపు వరి నాట్లు పూర్తి చేసుకోవాలి : ఎన్.విజయ్‌కుమార్





**కరప, (రాజధాని వార్తలు):** ఎల్నినో ప్రభావంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు వరి సాగులో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. విజయ్‌కుమార్ సూచించారు. జూలై 31లోపు వరినాట్లు పూర్తి చేసుకుని నారు మడి విధానాన్ని అనుసరించాలని రైతులకు తెలిపారు. శుక్రవారం కరప మండలంలోని కురాడ, వేములవాడ గ్రామాలను ఆయన సందర్శించి రైతులతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఇమ్మిడిశెట్టి సత్య మాట్లాడుతూ ఎల్నినో ప్రభావంతో పసిఫిక్ మహాసముద్రం వేడెక్కడం కారణంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో కాకినాడ జిల్లాలో సుమారు 18 నుంచి 20 శాతం వరకు వర్షపాతం తగ్గే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున వరి వెద జల్లే విధానం అనుకూలం కాదని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. వెదజల్లే విధానంలో విత్తనాల మొలక శాతం తగ్గిపోవడంతో పాటు పూతిక కలుపు అధికంగా పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందువల్ల రైతులు నారుమడి ఏర్పాటు చేసి నాట్లు వేయడం ఉత్తమమని సూచించారు. ఎం.టి.యు-1318 రకం వరి పంటకు 165 రోజుల వ్యవధి అవసరమవుతుందని, ప్రస్తుత వాతావరణ పరిస్థి తులను దృష్టిలో ఉంచుకుని ఆ రకం సాగును నివా రించడం మంచిదని రైతులకు వివరించారు. నానో యూరియా, నానో డి.ఏ.పీ ఎరువుల వినియోగంపై కూడా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు ఏపీఎఫ్ఆర్, ఏపీఏఐఎంఎస్ మొబైల్ యాప్‌ల వినియోగంపై అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వేములవాడ గ్రామంలో ధాన్యం పట్టుబడి విధానాన్ని జిల్లా వ్యవ సాయ అధికారి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కురాడ సొసైటీ అధ్యక్షులు వెలుగుబంట్ల సూరి నారాయణమూర్తి (సూరిబాబు), మండల వ్యవసాయ విస్తరణాధికారి ఎం.వి.సతీష్, ఎం.రాంబాబు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలి

## - స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ పొణకా దేవసేనమ్మ



**గూడూరు, (రాజధాని వార్తలు):** విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని స్వచ్ఛంద కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ దేవసేనమ్మ సూచించారు. శుక్రవారం గూడూరు పట్టణం లోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా జన విజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో, పీ.ఎస్.ఆర్ ట్రస్టు సహకారంతో పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల టాపర్ల అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ పొణకా దేవసేనమ్మ పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు రూ. 2,000 విలువైన చేతి గడియారం, మెమొంటో, జిప్ ఫైళ్లను స్వహస్తాలతో అందజేసి అభినందించారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించడం తమ ట్రస్ట్ ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్న ఆమె, ఈ టాపర్లను చూసి రాబోయే విద్యార్థులు సైతం స్ఫూర్తి పొంది, భవిష్యత్తులో తాము కూడా ఇలాంటి వేదికలపై బహుమతులు అందుకోవాలనే పట్టుదల పెంచుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలనే ఉద్దేశంతోనే ఈ ప్రోత్సాహకాలను అందిస్తున్నామని, జెవివి ఈ కార్యక్రమం నిర్వహించినంత కాలం పీ.ఎస్.ఆర్ ట్రస్టు తరపున నిరంతరాయంగా పూర్తి సహకారం ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఈ సదస్సులో సంస్థ అధ్యక్షుడు వేగూరు రాజేంద్ర ప్రసాద్‌తో పాటు ప్రతినిధులు నాగరాజు, రామ్మోహన్, చెంచు నారాయణ, పురుషోత్తమ రావు, రజనీకాంత్, ఆనంద్, సుబ్రమణ్యం, ఇబ్రహీం, ప్రభాకర్, సుబ్బారావు, ముని భాస్కర్, పుల్లంరాజు మరియు పాఠ శాల ప్రధానోపాధ్యాయులు భారతి, కుమార్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# మండల అభివృద్దే ధ్యేయంగా పనిచేద్దాం

## - మండల మీట్‌లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం





**వరదయ్యపాలెం, (రాజధాని వార్తలు):** వరదయ్యపాలెం మండల అభివృద్దే ధ్యేయంగా పనిచేద్దామని మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్లు, వంతెనలు నిర్మాణ పనులపై ఎమ్మెల్యే ఆరా తీశారు. అలాగే స్థానిక రిపోర్టర్ నాగార్జున తండ్రి భౌతిక కాయానికి ఎమ్మెల్యే నివాళి అర్పించారు. శుక్రవారం వరదయ్యపాలెం ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని ప్రసంగించారు. మండలంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని, నిధులు మంజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బ వంటి సమస్యతో ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లు, సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలో పూర్తయిన గ్రామ సచివాలయ భవనాలు, ఆరోగ్య కేంద్రాలు, రైతు సేవా కేంద్ర భవనాలను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకు వస్తే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతామని ఆయన తెలిపారు. అనంతరం శాఖల వారీగా తమ ప్రగతి నివేదికలను అధికారులు సభలో చదివి వినిపించారు. వరదయ్యపాలెం మండలంలో నిర్మాణ దశలో ఉన్న వంతెనలు, రోడ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇంజనీరింగ్ ఉన్నతాధికారులకు సూచించారు. 20 లక్షల రూపాయలతో గోవర్ధనపురం వంతెన నిర్మాణం, రూ.3 కోట్లతో పాండూరు రోడ్డు నిర్మాణం, రూ.2.50 కోట్లతో తడా నుండి శ్రీ కాళహస్తి వరకు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమైందని, వాటిని త్వరగా పూర్తి చేయాలని డీఈ, ఏఈలకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం వరదయ్యపాలెం మండలం పాండూరు ఒడ్డిపాలెంకు చెందిన ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ నాగార్జున తండ్రి చలపతి (84) పరమపదించారు.

సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మధ్యాహ్నం రిపోర్టర్ నాగార్జున స్వగ్రామానికి చేరుకొని ఆయన తండ్రి భౌతిక కాయానికి నివాళి అర్పించారు. అనంతరం రిపోర్టర్ నాగార్జున, అతని కుటుంబ సభ్యులను పరా మర్శించి, తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్ర మంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దాలి : ఎమ్మెల్యే



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** స్వచ్ఛతా కార్యక్రమాల్లో భాగంగా గ్రామాల నుండి చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప పిలుపునిచ్చారు. పెద్దాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మండల పరిధిలోని కాండ్రకోట, ఆనూరు గ్రామపంచాయతీలకు తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తలను సేకరించుటకు పుష్ కార్టులు కాండ్రకోట గ్రామానికి రెండు ఆనూరు గ్రామానికి ఒకటి అందజేశారు. పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్న రాజప్ప చేతుల మీదుగా సంబంధిత గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు పుష్ కాట్‌లను పంపిణీ చేసారు. ఈ పుష్కార్టులలో పాటు నాలుగు పెద్ద ప్లాస్టిక్ డ్రమ్ములు కూడా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛతా కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్నందున దానికి ప్రజలు, పారిశుధ్య సిబ్బంది సహకరించాలన్నారు. చెత్త నుంచి సంపదను తయారు చేసే విధంగా చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వెయ్యకుండా ఇంటింటికి వచ్చి సేకరించే కార్మికులకే చెత్తను అందించి గ్రామాలను పరిశుభ్రంగా తీర్చి దిద్దాలని కోరారు. ఎంపీడీవో కె.వి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, పెద్దాపురం ఏఎంసీ చైర్మన్ నూనె మంగలక్ష్మి రామారావు, పెద్దాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొయిళ్ళ కృష్ణమూర్తి, కాండ్రకోట ఆనూరు పంచాయతీ అభివృద్ధి అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సాగుకు సమాయాత్తం సూచనలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలంలో సాగుకు సమాయత్తం కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. అచ్చంపేట గ్రామంలో జరిగిన కార్యక్రమానికి వ్యవసాయ శాఖ ఎడిఎ దుర్గాలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 31 తేదీన సాగునీరు విడుదల జరుగుతుందన్నారు. ఎల్‌నినో కారణంగా పసిఫిక్ మహాసముద్రం వేడెక్కడం వల్ల భూమి మీదకు వేడిగాలుల ప్రభావం వలన కాకినాడ జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌కి సరాసరి మైనస్ 20 శాతం లోటు వర్షపాతం ఉండవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసిందన్నారు. జూన్‌లో 10 శాతం, జూలైలో 29 శాతం, ఆగస్టులో 21 శాతం, సెప్టెంబర్‌లో 15 శాతం చొప్పున రైతు సోదరులందరూ పంటను కొద్దిగా ముందుగా వేసుకోవాలని సూచించారు. మొదటి వరి సాగును ఎంచుకోవడానికి జూన్ 15 నుంచి జులై 31 లోపు వేసుకోవాలి. వరి కోత నవంబర్ 15 నుంచి నవంబర్ 30 లోపు చేసుకోవాలన్నారు. ఈసారి వాతావరణం వేడిగా ఉండటం వల్ల వరి పంట వెదజల్లే విధానం (డైరెక్ట్ సోయింగ్) వెళ్లకపోవడం మంచిదన్నారు. ఎందుకంటే దాని వలన మొలక శాతం దెబ్బ తినవచ్చునని, ఈ విధానంలో పూతిక కలుపు (వైల్డ్ పాడి వెరైటీ) కూడా ఎక్కువగా వచ్చునన్నారు. అందువలన వరి నారు పెంచుకొని నాట్లు చేసుకోవడం మంచిదన్నారు. చల్లని వాతావరణం ఉండి ఇంతకుముందు పూతిక కలుపు లేని పొలములో వెదజల్లే విధానములో వరి పండించవచ్చునన్నారు. మండలంలో ఎరువులు సరిపడ నిల్వలు ప్రైవేట్ డీలర్ల వద్ద ఖరీఫ్‌కు నిలవ ఉంచడం జరిగింది. నానో యూరియా నానో డిఏపి రైతులందరూ వాడి పర్యావరణాన్ని కాపాడాలని వ్యవసాయ శాఖ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఎంటియు 1318 ను 165 రోజులు కాలపరిమితి వరి వంగడం వేయకపోవడం మంచి దన్నారు. ఎందుకంటే ఎంటియు 7029 వరిరకం 150 రోజుల్లో పండుతుందని, ఎంటియు 1318 వేస్తే 15 రోజులు ఎక్కువ సమయం పడుతుందన్నారు. కానీ ఎంటియు 1318 గాలికి పడదు కానీ ఎల్నినో వలన వర్షాలు తక్కువగా పడితే నీరు చివరి దశలో అందక దిగుబడి తగ్గే ప్రమాదం ఉందన్నారు. కాగా మండలంలో ఎరువులు సరిపడ నిల్వలు ప్రైవేట్ డీలర్ల వద్ద ఖరీఫ్‌కు నిలవ ఉంచడం జరిగిందన్నారు. నానో యూరియా, నానో డిఏపి రైతులందరూ వాడి పర్యావరణాన్ని కాపాడాలని వ్యవసాయ శాఖ అధికారులు చూసిస్తున్నారన్నారు. కొంతమంది రైతులు వరి పంట కోసిన తర్వాత పంట అవశేషాలను కాల్చుతున్నారని, ఇలా చేయడం వలన భూమి లోని మనకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, వానపా ములు చనిపోతున్నాయన్నారు. దీనివలన వాతావరణ కాలుష్యం కూడా పెరిగిపోతుందని, పంట వ్యర్థాలను కలియ దున్నితే కంపోస్టుగా మారి తర్వాత పంటకు ఉపయోగపడుతుందన్నారు. ఎకరాకు మూడు బ్యాగులు ఎస్ఎస్పి వేసుకొని మూడుసార్లు దమ్ము చేసుకుంటే పంట అవశేషాలన్నీ కంపోస్ట్‌గా మారి నేల సారం పెరుగుతుందన్నారు. కాగా రానున్న సీజన్ నుండి పిఆర్ 126, ఎంటియు 1010 రకాలు రైతులెవ్వరు వేయవద్దని వ్యవసాయ శాఖ సూచిస్తుందన్నారు. పై రెండు రకాలు మిల్లింగ్‌లో నూకలు ఎక్కువగా వస్తున్నాయని, కాబట్టి ఈ రెండు రకాలు వచ్చే సీజన్ నుండి దాన్యం సేకరణ కూడా పిపిసి ద్వారా సేకరించడం జరగదని ఆయన తెలిపారు. రైతాంగం ఈ విషయాలు పరిగణనలోకి తీసుకుని దాళ్వా సాగుకు సమాయాత్తం తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# శాఖల పనితీరులో ముందు వరసన నెల్లూరు జిల్లా

## - ఆత్మకూరులో పలు శాఖలపై అధికారులతో సమీక్షించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





**ఆత్మకూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల పనితీరు విషయంలో నెల్లూరు జిల్లా ముందువరుసలో ఉండటం గర్వకారణమని రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం ఆత్మకూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో పలు ప్రభుత్వ శాఖలపై మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ జిల్లాలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం వల్ల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలవుతున్నాయని, ఈ విషయంపై గౌరవ ముఖ్యమంత్రి ప్రశంసించడం జిల్లా అధికారులందరికీ గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సీఎం ఇచ్చిన స్ఫూర్తితో జిల్లాలో అభివృద్ధిని మరింత హై స్పీడ్ పెంచాలని అధికారులకు మంత్రి పిలుపునిచ్చారు. సాగునీటి అంశాలపై సోమశిల, తెలుగు గంగ, నీటి పారుదల శాఖల పనితీరును సమీక్షించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కాలువల మరమ్మత్తులు, కొనసాగుతున్న పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు ముందే అన్ని పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. కొన్ని కాలువల పనులు నత్తనడకన సాగుతున్నాయని అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సైక్లోన్ రిలీఫ్, ఎఫ్ డీఆర్ గ్రాంట్ల కింద మంజూరైన పనులను వెంటనే వేగవంతం చేయాలని సూచించారు. సోమశిల ప్రాజెక్టుకు సంబంధించిన ఉత్తర, దక్షిణ కాలువల పనుల్లో ఉన్న ఇబ్బందులను సమీ క్షించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మైనర్, మీడియం ఇరిగేషన్ కింద రూ.3212 కోట్ల వ్యయంతో 440 పనులు మంజూరయ్యాయని, వాటిలో కొన్ని పూర్తయ్యాయని, మిగిలి నవి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తాగునీటి సరఫరా కోసం జలజీవన్ మిషన్ కింద రూ.6588 కోట్లతో 336 పనులు మంజూరై అమలులో ఉన్నాయని తెలిపారు. వేసవిలో ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సీపీడబ్ల్యూ ఎస్, ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాల కింద ఉన్న స్కీములను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు.

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో రూ.36 కోట్లతో రహదారులు, డ్రైన్లు, అమృత్ పథకం కింద రక్షిత మంచి నీటి పథకాల పనుల పురోగతిని సమీక్షించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులు సమన్వయంతో పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి పూర్తి స్థాయి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ప్రారంభమైన మాస్టర్ ప్లాన్ ప్రక్రియను ఇప్పుడు పూర్తి స్థాయిలో రూపొందించి నోటిఫికేషన్ కూడా పూర్తయ్యిందన్నారు. ఈ మాస్టర్ ప్లాన్‌ను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు పంపించి భవిష్యత్ నిధులను తీసుకురావడమే లక్ష్యమన్నారు. ప్రస్తుతం 23 వార్డులు ఉన్న ఆత్మకూరు మున్సిపాలిటీని 28 వార్డులుగా విస్తరించేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. ఆత్మ కూరు నియోజకవర్గ అభివృద్ధికి ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదులుకోకుండా నిధులు సమీకరించి సమగ్రంగా ఆత్మ కూరు అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం అని మంత్రి ఆనం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# దంపూరులో గడ్డి వామి దగ్ధం



## - 32 వేల రూపాయలు ఆస్తి నష్టం

**విడవలూరు, (రాజధాని వార్తలు):** పశువులు దాణా కొరకు భద్ర పరచిన గడ్డివామి దగ్ధం అయిన సంఘటన విడవలూరు మండలం దంపూరులో చోటు చేసుకొంది. పసల శంకరయ్యకు చెందిన రైతు గడ్డి వామిని గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టినందున గడ్డి పూర్తిగా అగ్నికి బూడిద అయిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేసారు. పోలీస్‌లకు ఫిర్యాదు చేయగా ఎస్సై నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేసరికి మొత్తం గడ్డి కాలిపోయింది. సుమారు 32 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని అంచనా. ఈ రైతు కష్టంలో కూరుకు పోయారు.

# సురేఖను సత్కరించిన బహుజన యూత్ ఫోర్స్ నాయకులు



**కోట, (రాజధాని వార్తలు):** మండలంలోని ఊనుగుంటపాలెం గ్రామంలో ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో కోట జడ్పీ హైస్కూల్‌నందు చదివి 570 మార్కులు సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన సందర్భంగా ఆ గ్రామానికి వెళ్ళి ప్రతిభను కనబరిచిన విద్యార్థిని కొట్టు సురేఖను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేసి భారత రాజ్యాంగ గ్రంథాన్ని మరియు ప్రైజ్‌మనీ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన యూత్ ఫోర్స్ గౌరవ సలహాదారులు ఐవీ రమణయ్య, దార్ల ఏడుకొండలు, కనుపూరు కృష్ణయ్య, మట్టిగుంట వెంకట సుబ్బయ్య, కన్వీనర్ శ్రీరాం శివ ప్రసాద్, నాయకులు మీజూరు మురళి, భూపతి మోహన సాయి, దాసరి అశోక్ కాంబ్లే, యర్రబోతు నాగేంద్ర బాబు, తూపిలి సుధీర్, ఏడుకొండలు, సురేష్, ఊనుగుం టపాలె గ్రామస్తులు దాసరి రవి, చెముడుగుంట మణి, నాగరాజు, వాకాటి వెంకటేశ్వర్లు, విజయ్, బివైఎఫ్ నాయకులు మొద్దు శ్యామ్, శ్రీరాం రవి, దాసరి విజయ్, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# విపిఆర్ ట్రస్ట్ ద్వారా నేత్ర పరీక్షలు ఎనలేని చర్య

## - బాషా యూత్ ఫౌండేషన్ చైర్మెన్ వనమాల జనార్ధన్ రావు





**విడవలూరు, (రాజధాని వార్తలు):** ఎందరో అన్ని విధాలుగా దానాలు చేస్తే ఎంపీ ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిలు విపిఆర్ పుణ్య దంపతులు మాత్రం వారు ఎక్కడా లేని విధంగా సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అండగా నిలవడంలాంటి చర్యలకు రుణ పడి వేలాది మందికి ట్రస్ట్ ద్వారా ఉచిత నేత్ర శిబిరంలు బస్సు ద్వారా ఏర్పాటు చేసి కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి ఉచిత కంటి అద్దాలను పంపిణీ చెయ్యడం బాధితులకు ఒక వరమని వనమాల అన్నారు. ప్రజా సేవకే వేమిరెడ్డి దంపతులు సమయాన్ని కేటాయించి అన్ని రంగాల్లో ఉన్న బాధితులకు అండగా నిలుస్తున్నారని వనమాల కొనియాడారు. ఇటీవల రామతీర్థంలో చేపట్టిన విపిఆర్ నేత్ర సేవలతో ఎంతో మందికి కంటి వెలుగులు నింపారని వనమాల అన్నారు.

# కంటి చూపులు ప్రసాదించిన వేమిరెడ్డి దంపతులు

## - టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి జి.వి.ఎన్ శేఖర్ రెడ్డి




**కొడవలూరు, (రాజధాని వార్తలు):** దేశములో దాతలు ఎందరో ఉన్నారు. అయినప్పటికీ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిలు ప్రజాసేవలో దిట్ట అని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహాక కార్యదర్శి జి వి ఎన్ శేఖర్ రెడ్డి అన్నారు. విపిఆర్ ట్రస్ట్ ద్వారా విపిఆర్ నేత్ర ఉచిత చికిత్సలను కొడవలూరు మండలంలోని బసవాయపాళెం పలు గ్రామాల్లో చేపట్టిన నేపథ్యంలో కంటి చూపులు సరిగా లేని వారికి కంటి అద్దాలను వెంటనే ఇచ్చి చూపులను ప్రసాదించిన వేమిరెడ్డి పుణ్య దంపతులకు తాము అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వి పి ఆర్ నేత్ర కార్యక్రమంలను బస్సులోనే శిబిరాలు నిర్వహించడం పట్ల దేశ స్థాయిలో కల్ల విపిఆర్ సేవలే గొప్పదని ఆయన కొనియాడారు. వేలాది మందికి కంటి పరీక్షలు చేపట్టిన ఘనత వి పి ఆర్‌కే సాధ్యం అని జి వి ఎన్ అన్నారు.



# ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**నెల్లూరు/కోవూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరులోని మినీ బైపాస్‌లో ఉన్న వీపీఆర్ కార్యాలయం నందు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చేతులు మీదుగా కార్యాలయంలో 23-05-2026 ఈరోజు సాయంత్రం 4:30 గంటలకు నెల్లూరులోని విపిఆర్ కార్యాలయంనందు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీని చేయునున్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ బీజేపి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# నెల్లూరు తీరంలో ఈదురు గాలులకు ఒరిగిన చెట్లు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఒక్కసారిగా నెల్లూరు తీరం వెంబడి బలమైన గాలులు వీయడంతో పలు ప్రాంతాల్లో అరటి చెట్లు, పలు రకాలు మొక్కలు ఒరిగి పంట నష్టం వాటిల్లిందని సమాచారం. ఒక్కసారిగా వాతావరణంలో మార్పుల వల్ల స్వల్ప అకాల వర్షం ఈదురు గాలులు వీచాయి. విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. ఇందుకూరుపేట మండలం, టీపీ గూడూరు, విడవలూరు, అల్లూరు, కావలి, తీర ప్రాంతంలో పలుచోట్ల ఈ గాలులకు కొన్ని పంటలు నేలకు ఒరిగి పంట నష్టం అక్కడ అక్కడ జరిగిందని అంచనాలు. ఏది ఏమైనా వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయి.

# వైఎస్ఆర్సిపి కేంద్ర పార్టీ ప్రతినిధుల నెల్లూరు నగర నియోజకవర్గ బిఎల్ఏలకు ఎస్ఐఆర్‌పై అవగాహన








**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు శ్రీ కన్వెన్షన్ హాల్లో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ మీజ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నగర నియోజకవర్గ బిఎల్ఏలకు ఎస్ఐఆర్‌పై అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి వైసిపి స్టేట్ సెక్రటరీ పుత్తా శివశంకర్ రెడ్డి, సెంట్రల్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఎస్ఐఆర్ సర్వేపై బిఎల్ఏలు బిఎల్ఓలను సమన్వయం చేసుకుంటూ పార్టీ ఓటర్ల పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైసిపి స్టేట్ సెక్రటరీ పుత్తా శివశంకర్ రెడ్డి సూచించారు. బిఎల్ఓలకు వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరు నగర నియోజకవర్గంలో చేపట్టే పార్టీ కార్యక్రమాలు శాసన మండలిలో ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టే విధంగా చంద్రశేఖర్ రెడ్డి వ్యవహరిస్తున్న పోరాట పటిమను ఎంపి గురుమూర్తి పుత్తా శివశంకర్ రెడ్డిలను కొనియాడారు. శుక్రవారం వైఎస్ఆర్ సీపీ కేంద్ర పార్టీ ప్రతినిధులు జిల్లాకు విచ్చేసి బిఎల్ఏలకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పించడం ఎంతో సంతోషకరమని పార్టీ ప్రతినిధులు తెలియజేసినారు. సమాచారం, సూచనల ఆధారంగా బిఎల్ఏలు బిఎల్ఓలను సమన్వయం చేసుకొని పార్టీ ఓటర్లు ఎక్కడ ఓటు కోల్పోకుండా చూడాలని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమం విజయవంతగా సాగింది.


# ఘనంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు






**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవే మార్గం – సేవే లక్ష్యం అనే నినాదంతో శ్రీకాళహస్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బాలు ఢిల్లీ బాబుఆధ్వర్యంలో ప్రాంతీయ వైద్యశాలలో పర్యవేక్షకురాలు, వైద్యుల బృందంతో కలసి రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం ఢిల్లీ బాబు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజవర్గంలో బొజ్జల సుధీర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హంగులకు, ఆర్భాటాలకు దూరంగా ఉండాలని శాసనసభ్యుల వారు దిశా నిర్దేశం ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా సేవా కార్యక్రమాలు చేయాలనే తలంపుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో ఉన్న రోగులకు మెరుగైన, మౌలిక వసతులు కల్పించే దిశగా బొజ్జల కుటుంబం ముందు వరుసలో ఉంటూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, ప్రతి మాసం ఈ వైద్యశాలను పర్యవేక్షిస్తూ రోగులకు అన్ని విధాలుగా మెరుగైన వైద్యం కల్పించే దిశగా కృషి చేస్తున్నందుకు ఆ కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు. అదే విధంగా ఈ జన్మదినం సందర్భంగా సుధీర్ రెడ్డిని మీరందరూ ఆయనకు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు కలిగే విధంగా ప్రార్థన చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్, వాకచర్ల గుర్రప్ప శెట్టి, కోలా సుబ్రహ్మణ్యం, బాబు నాయుడు, కోరా రాకేష్, వివేక్ గౌడ్, ఎంపి శ్రీను, కొండ సతీష్, లక్ష్మీనారాయణ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

# దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు



**బుచ్చి, (రాజధాని వార్తలు):** బుచ్చి మండల పరిధిలోని దామరమడుగులో ఉన్న ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీకి త్రాగునీరు అందించిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, స్థానికులు సంతోషం వ్యక్తం చేసారు.



ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కృషితో త్రాగు నీటిని ఏర్పాటు చెయ్యడం పట్ల స్థానిక మహిళలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ఇల్ నెస్ నుంచి వెల్ నెస్ దిశగా ఏపీ

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి చేస్తాం. ప్రభుత్వం నుంచి రూ.40 వేల కోట్లు, రూ. 60 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు కూడా వస్తాయన్నారు. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా గ్యాస్ కొరత, పెట్రోలు డీజిల్ ధరలు పెరిగినా... సమస్య తాత్కాలికమేనని అన్నారు. మహిళల కోసం కూటమి సర్కారు తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం 2 లాంటి పథకాలు అమలు చేసిందన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్‌తో పాటు చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. మహిళలపై జరిగే నేరాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

**గొడ్డలి పార్టీ గంగవెర్రులెత్తుతోంది**

రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ కావటంతో పాటు కూటమి చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులను చూసి గొడ్డలి పార్టీ గంగవెర్రులెత్తుతోందని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రజల ప్రాణాలు కాపాడే రాజకీయాలు ఒకవైపు ప్రజల్ని భయ పెట్టే మోసం చేసే రాజకీయాలు ఇంకోవైపు ఉన్నాయని ప్రజలు జాగ్రత్తగా గమనించాలని అన్నారు. నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్న వ్యక్తులు మీడియా ముందుకొచ్చి మంచోడినంటూ మాటలు చెబుతున్నారని.. ఇది గొడ్డలి పార్టీ నైజమని అన్నారు. వైసీపీ చేసిన 11 నిర్వాకాలను, అరాచక ఘటనలను సీఎం ప్రజలకు వివరించారు. ప్రజాస్వామ్యంలో గొడ్డలి పార్టీలకు చోటులేదని..సమాజానికి గొడ్డలి పార్టీ హానికరమని.. గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్ అంటూ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ అంశాలపై సీఎం మాట్లాడుతూ.. 1.వివేకా హత్యలో నాటకాలు ఆడారు, నంగనాచి కబుర్లు చెప్పారు - అంతిమ లబ్దిదారు ఎవరనేది...ప్రతి ఒక్కరికీ తెలుసు. 2.కోడికత్తి డ్రామా... గులకరాయి డ్రామా ప్రజలందరికీ జ్ఞాపకం ఉంది. ప్రజలను మోసం చేసే ఎత్తుగడ, దుర్మార్గానికి పరాకాష్ట. 3.దళిత డ్రైవర్ సుబ్రమణ్యం హత్య, డోర్ డెలివరీ చేసిన నిందితుడికి అండదండలు ఇచ్చారు. 4.మాస్క్ అడిగిన దళిత డాక్టర్ సుధాకర్ పై పై దాడి చేశారు, వేధించి ప్రాణాలు తీశారు. 5.కుటుంబ బంధాలపై గొడ్డలి వేటు వేశారు. ఆస్తి ఇవ్వకుండా తల్లికి, చెల్లికి అన్యాయం చేశారు. ఇంట్లో న్యాయం చేయకుండా బయట ఎలా న్యాయం చేస్తాడు. 6. హిందూ దేవుళ్లపై దాడులు చేశారు. అపవిత్ర కార్యక్రమాలు, కుట్రలు. తప్పుడు ప్రచారాలు చేశారు. 7. పోలవరం, అమరావతి, పెట్టుబడులు, అభివృద్ధిపై గొడ్డలి పార్టీ వేటు వేసింది. 8.నందం సుబ్బయ్య, చంద్రయ్య, జల్లయ్యల పీకలు కోసి నడిరోడ్డుపై చంపేసి రక్తదాహం తీర్చుకున్నారు. 9.గంజాయి బ్యాచ్ లకు ప్రోత్సాహం ఇచ్చారు. వాళ్ల కార్యకర్తలు రప్పా రప్పా రంకెలు వేశారు. జంతు రక్తంతో కటౌట్ కు అభిషేకాలు చేశారు. 10. కారు కింద వారి పార్టీ కార్యకర్త సింగయ్యను తొక్కించారు... కడపలో పెద్ద దస్తగిరిని చంపేశారు. 11.కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుకు రోజుకో నాటకం. పాస్టర్లతో దాడి డ్రామాలు చేస్తూనే ఉన్నారు." అని సీఎం వ్యాఖ్యానించారు. 5 ఏళ్ల పాటు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి నిద్ర లేకుండా చేశారు. ప్రజలకు నరకం చూపించారన్నారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తనను అరెస్టు చేసి జైల్లో పెట్టారని ఆరోపించారు. ప్రజలందరిలోనూ భయాందోళనలు కల్పించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే స్వేచ్ఛ కల్పించామని సీఎం స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం హెల్తీ వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజా వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళి ఇతర ప్రజాప్రతినిధులు, వైద్యారోగ్యశాఖ, చిత్తూరు జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సంచలన నిర్ణయం.. ఆ పదవికి రాజీనామా

**అమరావతి, (రాజధాని వార్తలు):** వైఎస్ఆర్ కడప జిల్లా రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన ప్రభుత్వ విప్ పదవికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి అందజేశారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో శనివారం రైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తనపై వచ్చిన పలు ఆరోపణలు, నెలకొన్న వివాదాలపై వివరణ ఇచ్చారు. అనంతరం వ్యక్తిగత కారణాలతో విప్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు పవన్‌కు తెలిపారు. కొన్ని రోజులుగా హర్ష వీణ, ఎమ్మెల్యే శ్రీధర్ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. తనను పెళ్లి చేసుకుంటానని శ్రీధర్ మోసం చేశారంటూ ఆమె సోషల్ మీడియా వేదికగా పలు సంచలన వీడియోలు రిలీజ్ చేశారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై కేసు నమోదు కాగా దర్యాప్తు కొనసాగుతోంది. మరోవైపు అరవ శ్రీధర్‌పై తాజాగా మరికొన్ని రాజకీయపరమైన ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే నైతిక బాధ్యత వహిస్తూ ప్రభుత్వ విప్ పదవికి ఎమ్మెల్యే శ్రీధర్ రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.

# కాలుష్య రహిత పుష్కరాల నిర్వహణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**- డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి నరసింహ కిషోర్**





**రాజమహేంద్రవరం, (రాజధాని వార్తలు):** రానున్న గోదావరి పుష్కరాలను కాలుష్య రహితంగా నిర్వహించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్, జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి పుష్కర ఘాట్ వద్ద ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ఈనెల 25న రాజమహేంద్రవరంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో అధికారులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించినట్లు తెలిపారు. గోదావరి పరీవాహక ప్రాంతంలో కాలుష్య నిర్మూలన, పుష్కరాల నిర్వహణకు అవసరమైన చర్యలపై డిప్యూటీ సీఎం ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు. ఆదివారం రాత్రి ఉపముఖ్యమంత్రి రాజమహేంద్రవరానికి చేరుకోనున్నారని, సోమవారం ఉదయం పుష్కర ఘాట్ నుంచి కోటిలింగాల రేవు వరకు బోటు ద్వారా వివిధ ఘాట్లను పరిశీలించనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే నల్లా ఛానల్‌ను కాలుష్య రహితంగా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలను కూడా పరిశీలించనున్నారని చెప్పారు. అనంతరం రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో గోదావరి పుష్కరాల నిర్వహణపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గోదావరి పవిత్ర నది అయినప్పటికీ ప్రస్తుతం కాలుష్య సమస్య తీవ్రమవుతోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటే రాబోయే పుష్కరాలను ఆరోగ్యవంతంగా, పరిశుభ్రంగా నిర్వహించవచ్చన్నారు. రాబోయే ఏడాది కాలాన్ని సద్వినియోగం చేసుకుని శాఖల మధ్య సమన్వయం, ప్రజాప్రతినిధుల సూచనలతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి కాలుష్య రహిత పుష్కరాల నిర్వహణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



**చిత్తూరు జిల్లాలో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ రిపోర్ట్ ప్రకటించిన అనంతరం జిల్లా ఇంచార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ సహా చిత్తూరు జిల్లా యంత్రాంగంతో గ్రూప్ ఫోటో దిగిన సీఎం చంద్రబాబు నాయుడు.**

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan